




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 318 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 20 జూలై 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :318 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 20 JULY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur







### 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల

## విజేతలకు సీఎం చంద్రబాబు అభినందనలు

- మొన్న జాతీయ సినీ అవార్డులు ప్రకటించిన కేంద్రం
- విజేతలపై అభినందనల వర్షం
- తెలుగు చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలు గర్వకారణమన్న ముఖ్యమంత్రి
- కళ, సంస్కృతి, సినిమా మన అస్తిత్వానికి మూలస్తంభాలని వ్యాఖ్య
- తెలుగు సినిమా మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్ష

**పెన్ పవర్ డెస్క్:** 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన

- మిగతా 2లో



## గిరిపుత్రులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్

**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం బల్లగరువు గ్రామ పర్యటన సందర్భంగా గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేసి మరోసారి మాట నిలబెట్టుకున్నారు. బల్లగరువు, వెలగపాడు, కొరపర్తి గ్రామాల్లో సుమారు రూ.కోటి విలువైన అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ఉప ముఖ్యమంత్రి గతంలో బల్లగరువు పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. తాగునీరు, అంగన్వాడీ భవనాలు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఆయన, ఆ హామీలను కార్యరూపంలోకి తీసుకొచ్చారు. మహిళలు, చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో బల్లగరువు, వెలగపాడు, కొరపర్తి గ్రామాల్లో మూడు అంగన్వాడీ కేంద్రాలను రూ.55 లక్షల వ్యయంతో

- మిగతా 2లో

### రామాయపట్నం పోర్టుపై జగన్ సంచలన ఆరోపణలు..

## కూటమి సర్కార్ తీరుపై ఫైర్

- రామాయపట్నం పోర్టుపై టీడీపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న జగన్
- భారీ నష్టానికి పోర్టును ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- రూ.4929 కోట్ల ప్రాజెక్టును రూ.1500 కోట్లకే అమ్ముతున్నారని విమర్శ
- టీడీపీ పెద్దల జేబులు నింపడానికే ఈ స్కామ్ అంటూ ఘాటు వ్యాఖ్యలు
- ఇదేం అర్థశాస్త్రం అంటూ చంద్రబాబును సూటిగా ప్రశ్నించిన జగన్



**పెన్ పవర్ డెస్క్:** రామాయపట్నం పోర్టు విషయంలో ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమైన రామాయపట్నం పోర్టును టీడీపీ పెద్దల జేబులు నింపేందుకు ఓ భారీ స్కామ్‌గా మార్చారని, రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగించేందుకు సిద్ధమయ్యారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేస్తూ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు.

మా హయాంలో పురోగతి... ఇప్పుడు ప్రైవేటుపరం నవ్యాంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి పోర్టులే కీలకమని భావించిన తమ ప్రభుత్వం, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించిందని జగన్ గుర్తుచేశారు. ఈ మూడు పోర్టులకు సంబంధించి భూసేకరణ, అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులు, ఆర్థిక వనరుల సమీకరణ వంటి అత్యంత క్లిష్టమైన పనులన్నీ తమ హయాంలోనే

- మిగతా 2లో

## గడువులోనే పనులు పూర్తి.. జాప్యానికి తావులేదు



**పెన్ పవర్ డెస్క్:** పాలకొల్లులో కోట్లాది రూపాయల వ్యయంతో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. పాలకొల్లులోని తన క్యాంపు కార్యాలయంలో

- మిగతా 2లో



### చారిత్రక పర్యటనకు రాష్ట్రపతి..

## తొలిసారిగా మాల్డోవా, నార్త్ మాసిడోనియాకు!

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు దేశాల పర్యటనకు శ్రీకారం
- తొలిసారిగా మాల్డోవా, నార్త్ మెసిడోనియాకు వెళ్లనున్న భారత రాష్ట్రపతి
- మూడు దశాబ్దాల తర్వాత రొమేనియాలో ముర్ము పర్యటన
- వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అజెండాగా ఈ చారిత్రక యాత్ర


- మిగతా 2లో

## ఓడలరేవు బీచ్‌లో విషాదం

### సముద్రంలో మునిగి ముగ్గురు యువకుల మృతి

- కోనసీమ ఓడలరేవు బీచ్‌లో తీవ్ర విషాదం
- సముద్ర స్నానానికి దిగి ముగ్గురు యువకులు గల్లంతు
- తొలుత ఇద్దరి మృతదేహాలు లభ్యం
- ఆ తర్వాత మరో యువకుడి మృతదేహం లభ్యం
- సెలవులకు ఊరికొచ్చి ప్రాణాలు కోల్పోయిన యువత

- మిగతా 2లో



## జానీమాస్టర్ వివాదం పరిష్కారం... నిషేధం ఎత్తివేసిన ఫెడరేషన్



- టాలీవుడ్ డ్యాన్సర్స్ అసోసియేషన్ వివాదానికి ఫిల్మ్ ఫెడరేషన్ తెర
- కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై విధించిన నిషేధం ఎత్తివేత
- సమస్య పరిష్కారానికి చొరవ చూపిన చిరంజీవి, బాలకృష్ణ
- సుమలత నాయకత్వంలోనే డ్యాన్సర్స్ యూనియన్ కొనసాగుతుందని స్పష్టత
- ఈ నెల 26న జనరల్ బాడీ మీటింగ్‌లో తుది నిర్ణయాలు

- మిగతా 2లో

### ఢిల్లీలో అఖిలపక్ష భేటీలో రగడ..

## విపక్షాల వాకౌట్

- నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు
- నిన్న అఖిలపక్ష భేటీలో గందరగోళం
- టీఎంసీ రెబల్ ఎంపీలను ఆహ్వానించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు
- నిరసనగా సమావేశం నుంచి కొద్దిసేపు వాకౌట్ చేసిన విపక్ష నేతలు
- రెబల్ ఎంపీలకు ఇంకా స్పీకర్ ఆమోదం లేదని విపక్షాల వాదన
- గుర్తింపు కోరిన పార్టీలను పిలిచామని స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం

**పెన్ పవర్ డెస్క్:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు కొన్ని గంటల ముందు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో గందరగోళం చెలరేగింది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) రెబల్ ఎంపీలకు ఆహ్వానం పలకడాన్ని నిరసిస్తూ విపక్ష పార్టీల నేతలు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.



- మిగతా 2లో

# ఎడిటర్ వ్యూ

## వచ్చే ఎన్నికలకు జగన్ యుద్ధరీతిని మార్చారా?

గన్ వచ్చే ఎన్నికల్లో పొత్తుకు సిద్ధమవుతున్నారా? అంటే రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. ఎప్పుడూ దేనినీ తోసిపుచ్చలేం. ప్రచారమని ఇప్పుడు అనుకున్నా.. బలమైన ప్రత్యర్థిని మట్టికరిపించాలంటే తన బలగాన్ని కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. అదే యుద్ధనీతి. రీతి కూడా. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉంది. అయితే కూటమి పాలనపై వామపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయి. చంద్రబాబు పాలనపై విరుచుకుపడుతున్నాయి. అలాగే ప్రతి సమస్యపై పోరాడుతున్నాయి. మరొకవైపు కూటమి లో జరుగుతున్న ప్రతి ఘటనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎర్రదండు కార్యక్రమాలను రూపొందించుకుంది.

**కూటమిలో బీజేపీ ఉండటంతో...**

కూటమిలో బీజేపీ ఉండటంతో సహజంగానే వామపక్షాలు జగన్ కు చేరువవుతాయంటున్నారు. అలాగని జగన్ కూడా బీజేపీకి దూరం కాదు. కానీ ప్రత్యక్షంగా పొత్తు లేదు కాబట్టి వైసీపీతో కలసి నడవటానికి ఎర్రన్నలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సీపీఐ నేత రామకృష్ణ ఇటీవల కాలంలో పదే పదే విమర్శలు చేయడం, సీపీఐ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సయితం ప్రతి అంశంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పందించడం ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. అలాగేఇక సీపీఎం తొలి నుంచి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగానే గళం విప్పుతూనే ఉంది. ఈ రెండు పార్టీలతో కలసి జగన్ వెళతారన్న ప్రచారం జరుగుతుంది.

**ఇప్పటి వరకూ ఒంటరిగానే...**

ఇప్పటి వరకూ జగన్ ఒంటరిగానే పోటీ చేస్తూ వచ్చారు. వామపక్షాలు మాత్రం ఒకసారి పవన్ తో కలసి పోటీ చేసి ఒక్క స్థానాన్ని కూడా దక్కించుకోలేదు. ఆ మాట కొస్తే రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వామపక్షాలకు ఇప్పటి వరకూ ప్రాతినిధ్యం లేదు. అయితే జగన్ కు తన బలం, బలగంపై అపార నమ్మకం ఉంది. ఒంటరిగానే పోటీ చేయాలన్న తపన ఉంది. కానీ కూటమిని ఎదుర్కొనాలంటే ఓటు బ్యాంకు లేకపోయినా గట్టి వాయిస్ ఉన్న వామపక్ష పార్టీలు తోడుగా నిలిస్తే కొంత రాజకీయంగా ఉపయోగం ఉంటుందని జగన్ భావిస్తున్నట్లు తెలిసింది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ లేకపోయినా వామపక్షాలతో జగన్ పొత్తు పెట్టుకునే అవకాశాలు మాత్రం కొట్టిపారేయలేం.

## గడువులోనే పనులు పూర్తి.. జాప్యానికి తావులేదు

- మొదటి పేజి తరువాయి

ఆదివారం నిర్వహించిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనం, ముస్లిం షాదీఖానా, గౌడ–శెట్టిబలిజ కళ్యాణ మండపం, 27వ వార్డులో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ అభివృద్ధి, టిడ్కో గృహాల మౌలిక వసతులు, వంద పడకల ప్రభుత్వాసుపత్రి సుందరీకరణ, ఎన్టీఆర్ కళాక్షేత్రం, నారా చంద్రబాబు నాయుడు ఉద్యానవనం, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఉద్యానవనం, మంచినీటి చెరువుగట్టు సుందరీకరణ, తూర్పు కాపుల కళ్యాణ మండపం, ఫిషర్‌మెన్ సామాజిక భవనం తదితర పనులపై శాఖలవారీగా సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ "ప్రతి పనికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించి, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్నారు .ప్రజల డబ్బుతో చేపడుతున్న పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని,పనులు ఆలస్యం కావడానికి ఎలాంటి కారణాలు చెప్పొద్దు. జాప్యం జరిగితే సంబంధిత అధికారులు, కాంట్రాక్టు సంస్థలపై బాధ్యత ఉంటుంది" అని స్పష్టం చేశారు.నెమ్మదిగా సాగుతున్న పనులపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, సంబంధిత నిర్మాణ సంస్థల ప్రతినిధులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అవసరమైన సాంకేతిక, పరిపాలనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. "పాలకొల్లును అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో, వేగంగా పూర్తి చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి" అని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, మున్సిపల్ ఇంజనీర్ రాజకుమార్, డిపిఓ వీరబ్రహ్మం , పబ్లిక్ హెల్త్ డి ఈ విజయ్, వివిధ శాఖల ఇంజినీర్లు, పాల్గొన్నారు.

## ఢిల్లీలో అఖిలపక్ష భేటీలో రగడ.. విపక్షాల వాకౌట్

- మొదటి పేజి తరువాయి

అయితే, ఇది కేవలం సాంకేతిక నిరసన మాత్రమేనని తెలిపి, కొద్ది నిమిషాలకే తిరిగి సమావేశంలో పాల్గొన్నారు.సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల అజెండాను చర్చించేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశం మొదలైన వెంటనే కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆప్, శివసేన (యూబీటీ) సహా పలు విపక్ష పార్టీల నేతలు నిరసనగా బయటకు వెళ్లిపోయారు. టీఎంసీ నుంచి తిరుగుబాటు చేసిన సుమారు 20 మంది ఎంపీలు నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)లో చేరారు. అయితే, ఈ విలీనానికి లోక్‌సభ స్పీకర్ నుంచి అధికారికంగా ఎలాంటి ఆమోదం లభించలేదని, పార్లమెంట్ రికార్డుల్లో వారు ఇంకా టీఎంసీ ఎంపీలుగానే ఉన్నారని విపక్షాలు వాదించాయి. పార్లమెంట్ వెబ్‌సైట్‌లో ఎన్‌సీపీఐ అనే పార్టీయే లేనప్పుడు వారిని ఎలా ఆహ్వానిస్తారని టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ ప్రశ్నించారు. ఇది నిబంధనలను ఉల్లంఘించడమేనని విపక్షాలు ఆరోపించాయి.

ఈ పరిణామంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. స్పీకర్ వద్ద గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న పార్టీలను ఆహ్వానించడం తమ బాధ్యత అని తెలిపారు. మరోవైపు, తమకు ఆహ్వానం అందడాన్ని ఎన్‌సీపీఐ నేత కకోలి ఘోష్ దస్తిదార్ స్వాగతించారు. ఈ ఘటనతో వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సమావేశాల్లో నీట్ పరీక్షల లీకేజీలు, వ్యవసాయ సమస్యలు, రామాలయ విరాళాల అంశాలను లేవనెత్తాలని విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

# ఆ సబ్ రిజిస్ట్రార్ రూటే సెపరేటు ..!

- నమ్మించి వంచించిన సబ్ రిజిస్ట్రార్ ..?
- ఆ అద్దె ఇంట్లోనే అధికారి ఓ మహిళతో సహ జీవనం
- ఆ మహిళ ఎవరు ... కమల్ హాసన్ 2.0 ఎపిసోడ్ -5 లో
  వృద్ధుడి నమ్మకమే పెట్టుబడిగా కలప అక్రమ తరలింపు!
- మాయమైన లక్ష విలువైన వేగేశ కలప
- సైజుల వారీగా కారులో సర్దేసిన సబ్ రిజిస్ట్రార్!
- బాధిత వృద్ధుడి నిస్సహాయత
- 79 ఏళ్ల వయసులో న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు!
- రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రార్ సీరియస్ యాక్షన్
- విచారణకు 2024 లోనే అధికారిక ఎండార్స్‌మెంట్!
- భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరిన ఫైల్
- తప్పించుకోలేని సాక్ష్యాలతో విచారణ గండం!
- సబ్ రిజిస్ట్రార్ బెదిరింపులకు వృద్ధుడు బలి..?

**చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యతలో ఉన్న ప్రభుత్వ అధికారి పైనే కలప అక్రమ తరలింపు ఆరోపణలు రావడం భీమడోలులో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 79 ఏళ్ల వృద్ధుడి ఫిర్యాదు, 2024లో జిల్లా రిజిస్ట్రార్ ఇచ్చిన విచారణ ఆదేశాలు, ఇప్పుడు మళ్లీ వెలుగులోకి రావడంతో ఈ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది.**

**ఎడిటర్ పెన్ పవర్ ఏలూరు /భీమడోలు, జూలై 19 :**




ప్రజల ఆస్తులకు చట్టబద్ధమైన రక్షణ కల్పించాల్సిన రిజిస్ట్రేషన్ శాఖలో పనిచేస్తున్న ఒక ప్రభుత్వ అధికారి పైనే అక్రమాల ఆరోపణలు రావడం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. భీమడోలు సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన వాసిరెడ్డి రాఘవేంద్ర ప్రసాద్ తనకు అద్దెకు ఇచ్చిన ఇంటి యజమాని అయిన 79 ఏళ్ల వృద్ధుడికి చెందిన సుమారు లక్ష రూపాయల విలువైన వేగేశ కలపను అక్రమంగా తరలించారని బాధితుడు చేసిన ఫిర్యాదు ఇప్పుడు మళ్లీ చర్చనీయాంశంగా మారింది. బాధితుడి వాదన ప్రకారం, ఇంటి ప్రాంగణంలో నిల్వ ఉంచిన ఖరీదైన వేగేశ కలపను సైజుల వారీగా వేరు చేసి కారులో తరలించారని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వివరాలతో పాటు తన వద్ద ఉన్న ఆధారాలను రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి సమర్పించినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన జిల్లా రిజిస్ట్రార్ 2024లోనే అధికారిక ఎండార్స్‌మెంట్ జారీ చేసి విచారణకు ఆదేశించినట్లు సమాచారం. అనంతరం సంబంధిత ఫైల్ భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరినట్లు తెలుస్తోంది. ఆరోపణలపై విచారణ కొనసాగించాల్సిన అవసరం ఉందని అప్పట్లోనే సూచనలు ఇచ్చినట్లు సమాచారం.

బాధితుడు తనకు న్యాయం జరగకపోవడంతో పలుమార్లు అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చిందని, వృద్ధాప్యంలో తీవ్ర మానసిక వేదనను ఎదుర్కొన్నానని ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. తనపై ఒత్తిళ్లు, బెదిరింపులు కూడా వచ్చాయని ఆయన ఆరోపించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో మరో కీలక అంశంగా బాధితుడు విజయ రత్నం తీవ్ర మానసిక క్షోభకు గురై అనంతరం ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారని సమాచారం. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా సంబంధిత విచారణ సంస్థల నిర్ధారణ వెలువడాల్సి ఉంది.

ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు, బాధిత కుటుంబ సభ్యుల వాదనలు, అందుబాటులో ఉన్న పత్రాలు, విచారణ పురోగతిపై పెన్ పవర్ దినపత్రిక ప్రత్యేక కథనాల శ్రేణిలో తదుపరి ఎపిసోడ్‌లో మరిన్ని వివరాలు వెల్లడించనుంది. ముఖ్యంగా బాధితుడి భార్య వెల్లడించనున్న అంశాలు ఈ కేసులో కొత్త కోణాలను వెలుగులోకి తెచ్చే అవకాశముందని స్థానికంగా చర్చ జరుగుతోంది.

**కలప చోరీ కేసులో తీవ్ర మానసిక క్షోభతో ప్రాణాలు కోల్పోయిన విజయ రత్నం.? భీమడోలు సబ్ రిజిస్ట్రార్ అక్రమాలపై తదుపరి ఎపిసోడ్ 5 లో విజయ రత్నం భార్య సంచలన వివరణ.. మరిన్ని నిజాలు పెన్ పవర్ పాఠకుల కోసం**

## ఓడలరేవు బీచ్‌లో విషాదం
### సముద్రంలో మునిగి ముగ్గురు యువకుల మృతి

కోనసీమ జిల్లాలో ఆదివారం సాయంత్రం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అల్లవరం మండలం ఓడలరేవు సముద్ర తీరంలో సరదాగా గడిపేందుకు వెళ్లిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు అలల ఉద్ధృతికి గల్లంతై ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో ఆ కుటుంబంలో తీరని శోకం మిగిలింది.వివరాల్లోకి వెళితే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన తొమ్మిది మంది కుటుంబ సభ్యులు ఆదివారం పిక్నిక్ కోసం ఓడలరేవు బీచ్‌కు వెళ్లారు. వీరిలో అరవింద్ (23), శ్రీరామ్ (17), మంచిల సాయి సముద్రంలో స్నానానికి దిగారు. అయితే, అలల తాకిడికి వారు అదుపుతప్పి సముద్రంలో కొట్టుకుపోయారు.దీంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. మత్స్యకారుల సహాయంతో గాలించగా, అరవింద్, శ్రీరామ్ మృతదేహాలు లభ్యమయ్యాయి. గల్లంతైన మరో యువకుడు సాయి మృతదేహాన్ని కూడా వెలికితీశారు. హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో చదువు, ఉద్యోగాల నిమిత్తం ఉంటూ ఇటీవలే సెలవులపై సొంత గ్రామానికి వచ్చిన యువకులు ఇలా ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒకేసారి ముగ్గురు యువకులు మృతి చెందడంతో మాచవరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సముద్ర తీరంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చారిత్రక పర్యటనకు రాష్ట్రపతి.. తొలిసారిగా మాల్డోవా, నార్త్ మాసిడోనియాకు!

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారం రోజుల విదేశీ పర్యటనకు ఆదివారం బయల్దేరారు. తూర్పు ఐరోపాలోని మాల్డోవా, నార్త్ మాసిడోనియా, రొమేనియా దేశాల్లో ఆమె పర్యటించనున్నారు. భారత రాష్ట్రపతి మాల్డోవా, నార్త్ మాసిడోనియాలకు వెళ్లడం ఇదే తొలిసారి కావడం ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యాన్ని ఇచ్చింది. అలాగే, మూడు దశాబ్దాల తర్వాత భారత రాష్ట్రపతి రొమేనియాలో పర్యటించనున్నారు.జులై 19 నుంచి 25 వరకు సాగే ఈ పర్యటనలో భాగంగా మూడు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తారు. వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ, వ్యవసాయం, విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా చర్చలు జరుపుతారు. పర్యటన తొలి అంకంలో మాల్డోవా అధ్యక్షురాలు మైయా సాందు ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటిస్తారు. అనంతరం నార్త్ మాసిడోనియాకు వెళతారు.ఈ రెండు దేశాల్లోని అధ్యక్షులు, పార్లమెంట్ స్పీకర్లతో రాష్ట్రపతి ముర్ము సమావేశమవుతారు. అక్కడి వ్యాపార ఫోరమ్‌లలో ప్రసంగించడంతో పాటు ప్రవాస భారతీయులతోనూ భేటీ అవుతారు. పర్యటన చివరి అంకంలో భాగంగా జులై 23 నుంచి 25 వరకు రొమేనియాలో పర్యటిస్తారు. ఈ పర్యటనతో ఆయా దేశాలతో భారత సంబంధాలకు కొత్త ఊపు వస్తుందని విదేశాంగ శాఖ ఆశాభావం వ్యక్తం చేసింది. పెట్టుబడి అవకాశాలను పరిశీలించేందుకు రాష్ట్రపతి వెంట ఉన్నతస్థాయి వ్యాపార ప్రతినిధి బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంటోంది.

## రామాయపట్నం పోర్టుపై జగన్ సంచలన ఆరోపణలు.. కూటమి సర్కార్ తీరుపై ఫైర్

- మొదటి పేజి తరువాయి

పూర్తయ్యాయని ఆయన వివరించారు.

ప్రాజెక్టుల పూర్తి కోసం ఈపీసీ కాంట్రాక్టులను కూడా ఖరారు చేసి, 2024 జూన్ నాటికి నిర్మాణ పనుల్లో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించామని తెలిపారు. ఇంత కష్టపడి ఒక రూపు తీసుకొచ్చిన పోర్టును ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అప్పనంగా ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు.

**పోర్టుతో ముడిపడిన భారీ ప్రాజెక్టులు**

రామాయపట్నం పోర్టు వల్ల రాష్ట్రానికి అపారమైన ఆర్థిక ప్రయోజనాలు చేకూరనున్నాయని జగన్ తన పోస్టులో ప్రస్తావించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సుమారు రూ.1 లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ పూర్తిగా రామాయపట్నం పోర్టుపైనే ఆధారపడి ఉందని తెలిపారు. ముడి చమురు దిగుమతికి ఈ పోర్టు కీలకం కానుందన్నారు. అలాగే, ఇండోసోల్ సోలార్ సంస్థ ఏర్పాటు చేయనున్న గిగా స్కేల్ తయారీ ప్లాంటుకు కూడా ఈ పోర్టే ఆధారం అని తెలిపారు. ముడిసరుకుల దిగుమతికి, తయారైన సోలార్ మాడ్యూళ్ల ఎగుమతికి ఈ డీప్ వాటర్ పోర్టు అత్యంత అవసరమని పేర్కొన్నారు.వీటితో పాటు, వైఎస్సార్ కడప జిల్లాలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నిర్మిస్తున్న ఉక్కు కర్మాగారానికి అవసరమైన ముడి ఇనుము, కోకింగ్ కోల్ వంటివి దిగుమతి చేసుకోవడానికి రామాయపట్నం పోర్టులో ఆ సంస్థ రెండు బెర్తులను అభివృద్ధి చేస్తోందని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టులన్నీ వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించడమే కాకుండా, రాష్ట్రానికి పన్నుల రూపంలో భారీ ఆదాయాన్ని సమకూరుస్తాయని జగన్ వివరించారు.

**రూ.3,500 కోట్ల నష్టానికి అమ్మకం**

ఇన్ని ఆర్థిక ప్రయోజనాలున్న రామాయపట్నం పోర్టును టీడీపీ ప్రభుత్వం ఓ భారీ స్కామ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తోందని జగన్ తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.4,929 కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తున్న ఈ పోర్టును, కేవలం రూ.1,500 కోట్ల ముందస్తు చెల్లింపులకే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తోందని ఆయన విమర్శించారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం వాటిల్లుతుందని, మిగిలిన రూ.3,500 కోట్లకు పైగా అప్పుల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే మోయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ పెద్దలకు నగదు ప్రవాహాలు సృష్టించడమే ఈ కుట్ర వెనుక ఉన్న అసలు లక్ష్యమని ఆయన ధ్వజమెత్తారు.

## 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు సీఎం చంద్రబాబు అభినందనలు

- మొదటి పేజి తరువాయి

విడుదల చేశారు. విజేతలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, తెలుగు చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలపై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు.తెలుగు సినీ పరిశ్రమకు చెందిన నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణుల అసాధారణ ప్రతిభ మన సినిమాకు గొప్ప గర్వకారణంగా నిలిచిందని చంద్రబాబు కొనియాడారు. "కళ, సంస్కృతి, సినిమా మన అస్తిత్వానికి, వారసత్వానికి బలమైన మూలస్తంభాలు. తెలుగు సినిమా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తరతరాలకు స్ఫూర్తినివ్వాలి" అని ఆయన తన పోస్టులో ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అవార్డులు గెలుచుకున్న వారందరూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తన పోస్ట్‌లో ప్రముఖ నటులు మమ్ముట్టి, యామీ గౌతమ్, కార్తీక్ ఆర్యన్, నిహారిక కొణిదెల, దర్శకుడు సుకుమార్‌లను ట్యాగ్ చేయడం విశేషం. దీంతో పాటు 'పుష్ప 2', 'కల్కి 2898 ఏడీ', 'లక్కీ భాస్కర్' వంటి ప్రతిష్ఠాత్మక చిత్రాల హ్యాష్‌ట్యాగ్‌లను కూడా జతచేశారు.

## జానీమాస్టర్ వివాదం పరిష్కారం... నిషేధం ఎత్తివేసిన ఫెడరేషన్

టాలీవుడ్ డ్యాన్సర్స్ అసోసియేషన్‌లో కొన్నాళ్లుగా కొనసాగుతున్న వివాదానికి ఫిల్మ్ ఫెడరేషన్ మధ్యవర్తిత్వంతో శుభం కార్డు పడింది. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై విధించిన శాశ్వత నిషేధాన్ని ఫెడరేషన్ అధికారికంగా ఎత్తివేసింది. సినీ పెద్దలు మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ చొరవ చూపడంతో ఈ సమస్య సామరస్యంగా పరిష్కారమైంది.

ఆదివారం ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం జరిగింది. ఈ భేటీకి దర్శకులు, నిర్మాతల మండలి ప్రతినిధులతో పాటు జానీ మాస్టర్, డ్యాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుమలత హాజరయ్యారు. వివాదానికి దారితీసిన పరిస్థితులపై జానీ మాస్టర్, సుమలత ఇచ్చిన వివరణతో ఫెడరేషన్ సంతృప్తి వ్యక్తం చేసింది. అనంతరం జానీ మాస్టర్‌పై విధించిన నిషేధాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.ఈ సందర్భంగా జానీ మాస్టర్ మాట్లాడుతూ, ఈ వివాదం కారణంగా ఎంతో మంది డ్యాన్సర్లు ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న మెగాస్టార్ చిరంజీవికి, అండగా నిలిచిన నందమూరి బాలకృష్ణకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిరంజీవి స్వయంగా తనతో, శేఖర్ మాస్టర్‌తో మాట్లాడి సమస్యను అర్థం చేసుకున్నారని, బాలకృష్ణ కాకినాడ నుంచి ఫోన్ చేసి సర్దుకుపోవాలని సలహా ఇచ్చారని వివరించారు.అసోసియేషన్ అధ్యక్షురాలు సుమలత మాట్లాడుతూ, డ్యాన్సర్ల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. డ్యాన్సర్లు ఇచ్చే రూ.100 చందాతోనే అసోసియేషన్ నడుస్తోందని, కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. సమస్య పరిష్కారానికి సహాయం చేసిన చిరంజీవికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

ఇది తమ కుటుంబ సమస్య అని, ఇప్పుడు అంతా సద్దుమణిగిందని నిర్మాతల మండలి ప్రతినిధులు అన్నారు. అసోసియేషన్ నుంచి రాజీనామా చేసిన సభ్యులంతా తిరిగి కలిసికట్టుగా పనిచేస్తారని ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న జనరల్ సెక్రటరీపై చర్యల విషయంలో ఈ నెల 26న జరిగే జనరల్ బాడీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇకపై సుమలత నాయకత్వంలోనే డ్యాన్సర్స్ అసోసియేషన్ కార్యకలాపాలు కొనసాగుతాయని ఆయన తేల్చిచెప్పారు. దీంతో యూనియన్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు పూర్తిగా తొలగిపోయాయి.

## గిరిపుత్రులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్

- మొదటి పేజి తరువాయి

నిర్మించారు. బల్లగరువు, వెలగపాడులో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో నూతన అంగన్వాడీ భవనాలు నిర్మించగా, కొరపర్తిలో గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగం ద్వారా అంగన్వాడీ భవనానికి ప్రహరీ గోడ నిర్మించారు. అదనంగా కొరపర్తి గ్రామంలో ఎంపీపీ పాఠశాల భవనాన్ని పునరుద్ధరించారు. తాగునీటి కోసం బోరు ఏర్పాటు చేసి, నీటి సరఫరా పైప్‌లైన్లు వేశారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాన్ని కూడా పూర్తి చేశారు.

గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గిరిజనులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## నిజజీవిత ఘటనలతో గిరిజనులకు పోలీసులు అవగాహన...!

**కొయ్యూరు,పెన్ పవర్ జూలై 19:** నిత్యం ఎక్కడో ఒక చోటు చేసుకుంటున్న సోషల్ మీడియా వేదికగా అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్,ఓటిపిలు, బ్యాంక్ వివరాలు వంటి సమాచారాన్ని తెలిపి మోసపోతున్న వారు నష్టపోతున్నారని అలాంటి వాటిజోలికి వెళ్ళి మీరు నష్టపోరాదని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు కొయ్యూరు వారపు సంతలో ఆదివారం పలు మారుమూల గిరి గ్రామాల్లో నుంచి వచ్చే యువత కు,మహిళలకు పోలీసులు నేడు సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వాటిపై ఏ విధంగా మోసపోతున్నది వివరిస్తూ అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ,అపరిచితుల మోసాలపై నివృత్తి కల్పించారు. డిజిటల్ అరెస్టు పేరుతో జరుగుతున్న మోసాలపై వాస్తవ కేసులను ఉదాహరణలుగా వివరిస్తూ మోసపోయిన బాధితులు ఎదుర్కొంటున్న ఇబ్బంది లను తెలియజేసారు. ఇలాంటి మోసాలకు గురైన వారు తక్షణమే 1930 హెల్ప్ లైన్ కు ఫోన్ చేయాలని సమీప పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని సూచించారు. మహిళలు మరియు బాలికల భద్రతపై మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్య



ప్రవర్తన,వేధింపులు, సోషల్ మీడియా ద్వారా జరిగే బ్లాక్ మెయిల్, నకిలీ సోషల్ మీడియా ఖాతాలు,పోటోలు మార్ఫింగ్ చేసి వేధించడం,బెదిరించడం వంటి నేరాల పై యువత కు,మహిళలకు వివరించారు. గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ, గంజాయి వినియోగం వల్ల ఆరోగ్యం, విద్య, ఉపాధి, కుటుంబ జీవితం తీవ్రంగా నష్టపోతున్న దృష్ట్యా యువత వాటి జోలికి పోవద్దనీ సి ఐ శ్రీనివాసరావు చూసించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల యువత, మహిళలు,పోలీసులు,స్థానికులు పాల్గొన్నారు.


# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


## బోడ్ రాజు మాస్టారు భౌతిక దేహాన్ని నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పాల్గుణ



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 19.** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని కర్రిముఖిపుట్టు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ముఖి బోడ్ రాజు (46) అనారోగ్యంతో శనివారం మరణించారు. ఆయన మరణ వార్త విన్న అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదివారం కరిముఖిపుట్టు గ్రామానికి చేరుకుని బోడ్ రాజు మాస్టారు యొక్క భౌతిక దేహాన్ని నివాళులర్పించారు. ఆయన కుటుంబాని పరామర్శించి, అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఉపాధ్యాయుని అంత్యక్రియలో పాల్గొని పాడెను మోసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా నేత వివిఎన్ మూర్తి, వైసీపీ మండల అధ్యక్షులు పాంగి పద్మరావు, సుజనకోట ఎంపిటిసి సుబ్బలక్ష్మి, మాజీ సర్పంచులు రమేష్, జగన్నాధం, నరసింగరావు, వైసిపి నాయకులు అర్జున్, సాధురం, కూడా మత్య లింగం, రాంప్రసాద్, బాకా సింహాచలం, పిత్ బాస్, దాసు, సింగోయ్ సింహాచలం, సన్యాసిరావు, మరియు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ కాలనీల్లో ఆధునిక గ్రౌండ్ల అభివృద్ధికి రూ.10 కోట్లతో ప్రణాళిక: పల్లా



**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,జులై 19** తలారి వానిపాలెంలోని బొర్రమాంబ గుడి సమీపం, ఫార్మాసిటీ కాలనీలో ఉన్న రెండు గ్రౌండ్లను ఒక్కొక్కటికి రూ.10 కోట్ల వ్యయంతో ఆధునీకరించి ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. తలారి వానిపాలెంలోని గ్రౌండ్‌ను సందర్శించి మొత్తం స్థలాన్ని పరిశీలించి అధికారులు, పార్టీ నాయకులతో కలిసి అభివృద్ధి ప్రణాళికపై చర్చించారు. ఈ ప్రాంగణాలను ఆధునిక సౌకర్యాలతో కూడిన మోడ్రన్ గ్రౌండ్లుగా తీర్చిదిద్దితే యువతకు క్రీడలు, వ్యాయామం చేసే అవకాశం కలుగుతుందని అన్నారు.ప్రస్తుతం యువత గంజాయి, మాదకద్రవ్యాలు, సెల్‌ఫోన్లకు పరిమితమవుతున్నారని, వాకింగ్ చేయడానికి తగిన ప్రదేశాలు లేక మహిళలు సహా ప్రజలు ఆరోగ్యపరంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు విఎంఆర్డీఏ సహకారంతో ఈ రెండు ప్రాంగణాలను త్వరితగతిన అభివృద్ధి చేసి, అగనంపూడి మరియు ఫార్మాసిటీ ప్రాంతాలను ఆధునిక వసతులతో తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.అగనంపూడి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు, 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర, జనసేన అధ్యక్షుడు గవర సోమశేఖర్, మాజీ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కరణం సత్యారావు, రాష్ట్ర సాగర్ కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రం నూకరాజు, కోసూరి తాతారావు, విందుల రాజు, గొల్లవిల్లి కమాండో నూకరాజు, బలిరెడ్డి సత్యనారాయణ, డొక్కా రమేష్, గంతకోరు అప్పారావు, కొర్రాయి నాగార్జున, శీరంశెట్టి బాబ్జి, ఈగల పోలినాయుడు, తలారి వెంకటరమణ, ఉరుకూటి అప్పలరాజు, ఉరుకూటి రామనాయుడు, పొన్నగంటి వెంకటరమణ, రవి, భాస్కర్, వసంత్, చందు, తలారి శ్రీనివాసరావు, సర్వశుద్ధి అప్పారావు,శివకుమార్, అచ్యుత్, కన్నారావు, జగదీష్, గీతా అన్నపూర్ణ, రావాడ శిరీష, గోపిశెట్టి పద్మ తదితరులు పాల్గొన్నారు.



## మండల సమస్యలు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి

**కొయ్యూరు,పెన్ పవర్ జులై19:** మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జారెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు బిజెపి మండల నేతలు తెలిపారు. కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం జలదంలో జరిగిన గిరిజన హక్కులు సమస్యలపై అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న కొయ్యూరు మండల బిజెపి నేతలు పలు సమస్యలను ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా గిరిజనులకు సంజీవనైన 1/70 చట్టం పటిష్టంగా అమలుపరిచే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు, జీవో నెంబర్ 3 ని తిరిగి పునరుద్ధరించాలని, సాధ్యం కానీ పక్షంలో గిరిజన ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు శత శాతం ఉద్యోగ భద్రత కల్పించే జీవో నైనా రూపొందించి అమలు పరచాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేసినట్లు నేతలు తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో బాక్సైట్ తవ్వకాలు మొదలుపెడితే భవిష్యత్తులో గిరిజనుల జీవితాలు అధ్వానంగా తయారయ్యే పరిస్థితి నెలకొంటుందని కావున బాక్సైట్ తవ్వకాల యోచనను సైతం విరమించుకునే విధంగా చర్యలు చేపట్టాలని చైర్మన్ ను కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. వీటన్నింటిపై ఆయన సానుకూలంగా స్పందించారని బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్, జిల్లా నేత రాజు, లోకుల కిరణ్, మురళీకృష్ణ తెలిపారు.

## డ్వాక్రా మహిళలకు ఘనంగా సన్మానం.

**కొయ్యూరు,పెన్ పవర్ జూలై 19:** 30 ఏళ్లుగా ఒకే డ్వాక్రా గ్రూప్ లో ఉంటూ ఉత్తమ డ్వాక్రా మహిళ సంఘ సభ్యులుగా సేవలు పొంది 60 ఏళ్లు నిండిన ముగ్గురు మహిళలకు ఘనంగా సన్మానం చేశారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యూరు మండలంలోని నడింపాలెం యర్ర కొండమ్మ తల్లి డ్వాక్రా గ్రూప్ సభ్యులైన షేక్ భషిరా ఘని, నడిగట్ల అచ్చుయ్యమ్మ, వేమల సోములమ్మ సభ్యులు ఆ గ్రూప్ లో ముప్పైఐదేళ్ళుగా సభ్యులుగా ఉండి 60 ఏళ్లు నిండిన సందర్భంగా వారికి యర్రకొండమ్మ గ్రూప్ సభ్యులు అంతా కలిసి దుశాలువా తో ఘనంగా సన్మానం చేశారు. మండల పరిధిలో ఉన్న డ్వాక్రా సంఘాల గ్రూపుల్లో ఉత్తమ గ్రూప్ గా ఎంపికైన వీరికి తమ సంఘం తరుపున ఆదివారం ప్రత్యేకంగా సన్మానం నిర్వహించినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి ఓ గాం రామయ్యమ్మ, సంఘం



ప్రసిడెంట్ సుమార్ల రమణమ్మ, సెక్రటరీ పల్లా గాం రాజేశ్వరి, పాలపర్తి దేవి, వేమల వరలక్ష్మీ, వరలక్ష్మీ, పందల సూర్యకాంతం, సుమాల లక్ష్మి, పందాల లక్ష్మీ పాల్గొన్నారు.

## పంటల బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...!

**మండల మండల వ్యవసాయ అధికారి శివరామ ప్రసాద్ వెల్లడి**

**కొయ్యూరు,పెన్ పవర్ జూలై19 :** రాష్ట్ర ప్రభుత్వం 2026--27 సంవత్సరానికి గానూ పంటల బీమా పథకం కొయ్యూరు మండల పరిధిలోని రైతులు ఖరీఫ్ 2026 సీజన్‌కు సంబంధించి నిర్ణీత గడువులోపు తమ పంటలను బీమా పరిధిలోకి తెచ్చుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి శివరామ ప్రసాద్ అన్నారు. ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన( పి ఎం ఎఫ్ బి వై ) కింద వివిధ పంటల నమోదుకు గడువు 1.వరి పంట బీమా నమోదుకు ఆగస్టు 15, 2026 చివరి తేదీ కాగా, రైతు చెల్లించాల్సిన ప్రీమియం ఎకరానికి రూ. 646.15 గా ఉంది. అలాగే మొక్కజొన్న (ప్రీమియం రూ. 501.01), రాగి (ప్రీమియం రూ. 258.10), మరియు పసుపు (ప్రీమియం రూ. 1,336.03) పంటల నమోదుకు జూలై 31, 2026 వరకు అవకాశం ఉంది,బ్యాంకు రుణం తీసుకున్న మరియు రుణం తీసుకోని రైతులు ఇద్దరూ కూడా నిర్ణీత గడువులోపు ఈ అవకాశాన్ని వాడుకోవాలి. చివరి తేదీ ముగిసిన తర్వాత బీమా నమోదుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఉండదు అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.




## పంచదార్ల కొండను కొల్లగొడుతున్నారు: గుడివాడ అమర్‌నాథ్ ఫైర్

**21న ఛలో పంచదార్ల'కు పిలుపు**

**విశాఖ తూర్పు,పెన్ పవర్,జూలై 19:** పంచదార్ల పవిత్ర క్షేత్రంలో అక్రమ మైనింగ్ సాగుతోందని వైయస్సార్‌సీపీ నేత,మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు.

శనివారం విశాఖ వైయస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తన పీఏ పేరిట, జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్. లక్ష్మీనరసింహా మినరల్స్ పేరిట పంచదార్ల కొండపై మైనింగ్ లీజులు తీసుకుని వేల కోట్లు దోచుకుంటున్నారని మండిపడ్డారు.

పర్మిట్ హద్దులు దాటి భూమిలో 70 అడుగులు, కొండలో 60-70 అడుగుల మేర తవ్వడంతో పంచదార్ల పుణ్యజలాల్లో బురద నీరు వస్తోందని చెప్పారు. సింహాచలంతో పాటు విశాఖలోని అన్ని కొండలను తవ్వేస్తున్నారని ఆరోపించారు.

పంచదార్ల మైనింగ్ లీజును వెంటనే రద్దు చేయాలని, ఆ ప్రాంతాన్ని 'నో మైనింగ్ జోన్'గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

అక్రమ మైనింగ్‌ను వ్యతిరేకిస్తూ ఈ నెల 21న 'ఛలో పంచదార్ల' నిర్వహిస్తామని ప్రకటించారు. మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి కె.కన్నబాబుతో పాటు పార్టీ నేతలు పాల్గొంటారని తెలిపారు. పత్రికా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, వైయస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్ పాల్గొన్నారు.






# కూటమి ప్రభుత్వ కక్షపూరిత రాజకీయాలకు మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ బలి

- రాక్షస పాలనకు త్వరలోనే ముగింపు పలుకుతాం
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్
- జగనన్న తిరిగి అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం
- పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



**పెందుర్తి, పెన్ పవర్, జూలై 19 :** కూటమి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ ప్రతిపక్ష నాయకులను ఇబ్బందులకు గురిచేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్ ఆరోపించారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్‌కు చెందిన సొంత భవనాన్ని కక్షపూరితంగా తొలగించారని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్‌తో కలిసి వైసీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్ పెందుర్తి నియోజకవర్గం రాంపురంలోని అదీప్ రాజ్ స్వగ్రామానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై నాయకులు చర్చించారు. అనంతరం బొడ్డేటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఈ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు తగిన సమాధానం చెబుతారని, కూటమి పాలనకు ముగింపు తప్పదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నాయకులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు జరిగిన అన్యాయాలకు వడ్డీతో సహా సమాధానం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు బైలపుడి భగవాన్ జయరామ్, ఎస్ఈసీ సభ్యులు కోడిగుడ్ల దేవి సాంబ, బొకం రామానాయుడు, కోటన రాము, పాలిశెట్టి సురేష్ రాజ్, సబ్బవరం మండల పార్టీ అధ్యక్షుడు కర్రి బాబు, 94వ వార్డు అధ్యక్షుడు తమర్ల నర్సింగ్, 97వ వార్డు అధ్యక్షుడు మెంతి మహేష్, బండి సత్తిబాబు, అవగడ్డ శ్రీనివాస్, బొడ్డు ప్రకాశ్, మువ్వల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గానకోకిల ఎస్.జానకికి కళాసేవా పీఠం ఘన నివాళి

- తెలుగు సినీ ప్రపంచంలో మహా గాయకురాలి శకం ముగియడం బాధాకరం
- అద్భుత స్వరంతో కోట్లాది మంది ప్రేక్షకుల సంపాదించుకున్న గాయని
- హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఎస్.జానకి



**గోపాల పశ్చిమ, పెన్ పవర్, జూలై 19 :** ప్రముఖ సినీ గాయని, గానకోకిల స్వర్గీయ ఎస్.జానకి మృతికి కళాసేవా పీఠం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. గోపాలపట్నం గ్రంథాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాసేవా పీఠం అధ్యక్షులు గోరపల్లి బంగార్రాజు, ప్రధాన కార్యదర్శి కొంతం నూకరాజేశ్వరరావు తదితరులు పాల్గొని ఎస్. జానకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాసేవా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు మాట్లాడుతూ, తెలుగు సినీ ప్రపంచంలో ఒక మహా గాయకురాలి శకం ముగియడం అత్యంత బాధాకరమని అన్నారు. ఎస్.జానకి తన అద్భుతమైన స్వరంతో ఎన్నో మధురమైన పాటలను ఆలపించి, తెలుగు సినీ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆమె గాత్రం ద్వారా ఎన్నో తరాల సంగీతాభిమానులను అలరించారని, ఆమె సేవలు తెలుగు సినీ సంగీత రంగానికి ఎప్పటికీ మరువలేనివని అన్నారు. కళాసేవా పీఠం గౌరవ అధ్యక్షులు చందు సుబ్బారావు మాట్లాడుతూ ఎస్.జానకి వంటి మహా గాయకురాలు మళ్లీ తెలుగు సినీ జగత్తులో పుట్టడం చాలా అరుదని అన్నారు. ఆమె గాన ప్రతిభ, మధుర స్వరం, సంగీతానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఎస్. జానకి పాటలు భవిష్యత్ తరాలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో కళాసేవా పీఠం గౌరవ సలహాదారులు తాంద్రంగి రామారావు, మిద్దె అప్పారావు, ఆర్గనైజర్ కొప్పిశెట్టి వెంకట్, గ్రంథాలయ ఇన్‌చార్జి నరసింహం, ఎం.ఎన్.వి. శ్రీనివాసరావు, వై. రమణరావు, ఏ.ఎస్.ఆర్. కిషోర్, నాయుడు, పాణిగ్రహి, విశ్వేశ్వరరావు, అరిపాక కృష్ణారావు తదితరులు పాల్గొని ఎస్. జానకి చిత్రపటానికి నివాళులర్పించారు. ఎన్నో దశాబ్దాల పాటు తన మధుర గానంతో సినీ సంగీత ప్రియులను అలరించిన ఎస్. జానకి తెలుగు సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని కార్యక్రమంలో పాల్గొన్న వారు కొనియాడారు. ఆమె ఆలపించిన మధుర గీతాలు సంగీతాభిమానుల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని పేర్కొన్నారు.

## విజయనగరం వసతి గృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, సింహాచలం ఈఓ

- విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం
- మోడ్రన్ కిచెన్ ఏర్పాటుకు సూచన
- విద్యార్థుల సమస్యలపై ఆరా
- డిష్‌వాషర్, వాష్‌రూమ్‌ల మరమ్మతులకు ప్రాధాన్యం



**సింహాచలం, పెన్ పవర్, జూలై 19 :** విజయనగరంలోని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన విద్యార్థుల వసతి గృహాన్ని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, సింహాచలం దేవస్థానం ఈఓ జల్లేపల్లి వెంకట్రావు సంయుక్తంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో చేపట్టాల్సిన భవిష్యత్తు అభివృద్ధి పనులు, కొత్త నిర్మాణాల పురోగతిని దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు అందుతున్న భోజన వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రతా ప్రమాణాలు, వంటశాల నిర్వహణ తదితర అంశాలపై ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఈఓ జల్లేపల్లి వెంకట్రావు సుదీర్ఘంగా చర్చించారు. ప్రతిరోజూ సుమారు 400 నుంచి 500 మంది విద్యార్థులు భోజనం చేస్తున్న నేపథ్యంలో, విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందేలా వంటశాల నిర్వహణ ఉండాలని సూచించారు. హాస్టల్‌లో వంటశాలను ఆధునికీకరించి మోడ్రన్ కిచెన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే భోజన పాత్రలను పరిశుభ్రంగా శుభ్రం చేసేందుకు డిష్‌వాషర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని, విద్యార్థుల ఆరోగ్యం, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని వాష్‌రూమ్‌లకు అవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఈఓ జల్లేపల్లి వెంకట్రావు స్థానిక సిబ్బందితో మాట్లాడి హాస్టల్ నిర్వహణకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఈఓ జల్లేపల్లి వెంకట్రావు ఎంఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్, మ్యూజిక్ కాలేజ్ ప్రిన్సిపాల్, సంస్కృత కాలేజ్ ప్రిన్సిపాల్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విద్యార్థుల విద్య, వసతి, మౌలిక సదుపాయాలు, సంస్థల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, సౌకర్యాలు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బండారు రాంబాబు, ఏఈఓ పిల్లా శ్రీనివాస్, పర్యవేక్షణ అధికారి ఇన్‌చార్జి మూల వాసు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దారలమ్మ ఆలయం వద్ద వాహనాల రద్దీ.. ట్రాఫిక్ జామ్‌తో భక్తుల అవస్థలు



- దారలమ్మ ఆలయంలో భక్తులకు కనీస వసతులు కరువు
- అధికారుల నిర్లక్ష్యంపై సీపీఎం నేత అంపురంగి బుజ్జిబాబు అసహనం

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, జూలై 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలోని ఆంధ్ర--ఒడిశా గిరిజనుల ఆరాధ్య దైవంగా ప్రసిద్ధి చెందిన దారలమ్మ ఆలయం వద్ద ఆదివారం భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దారలమ్మ అమ్మవారి దర్శనానికి వేలాదిగా భక్తులు తరలిరావడంతో వాహనాల రద్దీ పెరిగింది. అదే సమయంలో కురుస్తున్న వర్షం, దట్టమైన పొగమంచు కారణంగా రోడ్లు స్పష్టంగా కనిపించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాహనాలు నెమ్మదిగా కదలడంతో ట్రాఫిక్ స్తంభించి, భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా గాలికొండ ఎంపీటీసీ, సీపీఎం మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు ఆలయ నిర్వహణ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ, ఆలయంలో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ఈఓ, పాలకమండలి పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు దారలమ్మ తల్లి దర్శనానికి వస్తున్నారని, తలనీలాలు సమర్పించడం, కోళ్లు, మేకలతో మొక్కుబడులు తీర్చుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. ఈ మొక్కుబడుల ద్వారా ఆలయానికి భారీగా ఆదాయం సమకూరుతున్నప్పటికీ, ఆ నిధులను భక్తుల సౌకర్యాల కోసం వినియోగించడం లేదని విమర్శించారు. తలనీలాలు సమర్పించే ప్రాంతాలు, మొక్కుబడులు చెల్లించే ప్రదేశాల్లో పరిశుభ్రత లేకపోవడంతో పాటు తాగునీరు, నీడ, విశ్రాంతి షెడ్లు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని తెలిపారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సిబ్బంది నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని పేర్కొన్నారు. దారలమ్మ ఆలయంలో తాగునీరు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పరిశుభ్రత, విశ్రాంతి షెడ్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించి, భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులను భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

## భక్తితో సాగిన అమ్మవారికి ఆషాఢ మాస సారె



**విశాఖ తూర్పు,పెన్ పవర్,జూలై 19:** ఆషాఢ మాసం సందర్భంగా లక్ష్మీనగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ సిద్ధి వినాయక దుర్గా దేవి అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం అమ్మవారికి ఆషాఢ సారెను భక్తిశ్రద్ధలతో సమర్పించారు.

డప్పులు, మేళతాళాల నడుమ రాజీవ్ నగర్, కనకదుర్గ నగర్, ప్రజాశాంతి నగర్, అంబేద్కర్ న్యూ కాలనీలకు చెందిన మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. పట్టుచీర, పసుపు, కుంకుమ, పూలు, పండ్లతో కూడిన సారెను అమ్మవారికి సమర్పించారు.

ఆలయ ప్రధాన అర్చకులు ప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని మహిళలు మొక్కులు చెల్లించారు.

ఈ కార్యక్రమంలో దుర్గారావు, రమ, రమేష్, గోపల్లి రామకృష్ణ, తాతాచారి శ్రీను, శేషు, అన్నపూర్ణతో పాటు నాలుగు కాలనీలకు చెందిన పెద్దలు పాల్గొన్నారు.

ప్రతి ఏటా ఆషాఢంలో అమ్మవారికి సారె సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

# ధార్మిక్ సేవా ఫౌండేషన్ దాతృత్వం...!



- పాత పాడి, బాలరేవులలో మినరల్ వాటర్ ప్లాంట్ ల ఏర్పాటుకు చర్యలు...
- రెండు ఆలయాల పునరుద్ధరణకు చొరవ...

**కొయ్యూరు,పెన్ పవర్ జూలై19:** ధార్మిక సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలకు సంస్థ ప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపారు. అల్లూరి అనకాపల్లి పోలవరం జిల్లాల్లో పలు గ్రామాల్లో ధార్మిక్ సేవా ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహణకు సంస్థ ప్రతినిధుల శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా కొయ్యూరు మండలంలో త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాలరేవుల గ్రామం తో పాటు కలుషిత త్రాగునీరు కారణంగా కిడ్నీ సంబంధ వ్యాధులకు గురవుతున్న పాతపాడి గ్రామంలో సురక్షిత త్రాగునీరు అందించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఫౌండేషన్ ప్రతినిధులు చొరవ చూపారు. దీనిలో భాగంగా శని ఆదివారాల్లో ఆయా గ్రామాల్లో వనవాసి కళ్యాణ ఆశ్రమం రాష్ట్ర కమిటీ సభ్యులు డివిడి ప్రసాద్, బిజెపి అల్లూరి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గౌరీ పార్వతి, బిజెపి నేతలు డి పద్మరాజు ఎం చక్రరావు, ఏ రాజుబాబు, ఆర్ చంద్రరావు, జి దేవుడు, నాగేశ్వరరావు, టి సూరిబాబు తదితరులతో కలిసి సంస్థ ప్రతినిధులు రాజశేఖర్ రెడ్డి రాట్నాల సూర్య లు పర్యటించి ఆయా గ్రామాల ప్రజలతో సమావేశం అయ్యారు. కొత్తపాడి బాలరేవుల గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రామస్తుల అంగీకారం అభ్యర్థనతో ఏర్పాటు చేసేందుకు సముకత వ్యక్తం చేశారు. అలాగే బాలరేవుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరమ్మత్తులు చేపట్టేందుకు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. తొందరలోనే వీటి పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అలాగే పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండల పరిధి గ్రామాలలోనూ, అనకాపల్లి జిల్లా గొలుగొండ పరిధి గ్రామాల్లోనూ ఫౌండేషన్ ప్రతినిధులు పర్యటించి ఆయా చోట్ల తమ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టబోయే సేవా కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు.

పెదమాకవరం మోదకొండమ్మ, బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ముందడుగు:

పెద్ద మాకవరం గ్రామంలో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న ఈ ప్రాంత వాసులు ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయాన్ని, దేవతలచే ప్రతిష్టించబడిన బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయాన్ని ధార్మిక సేవా ఫౌండేషన్ ప్రతినిధులు రాజశేఖర్ రెడ్డి, సూర్య సందర్శించి ఆలయాల స్థితిగతులపై ఆరా తీశారు. మోదకొండమ్మ తల్లి ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు, బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయ రేకుల షెడ్డు చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేసేందుకు ఫౌండేషన్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. మండలంలో ఏకకాలంలో అనేక సేవా కార్యక్రమాలకు ప్రత్యేక చొరవ చూపుతూ ముందుకు వచ్చిన ధార్మిక్ సేవ ఫౌండేషన్ ప్రతినిధులను మండలవాసులు అభినందిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## ప్రతిష్ఠాత్మక ఐ ఎస్ యు క్యాంప్‌కు నర్సీపట్నం స్కేటర్ చైత్ర దీపిక ఎంపిక



**నర్సీపట్నం, పెన్ పవర్ (జూలై 19) :** అనకాపల్లిజిల్లా, నర్సీపట్నంకు చెందిన అంతర్జాతీయ ఐస్, రోలర్ స్కేటర్ పెదిరెడ్ల చైత్ర దీపిక ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ స్కేటింగ్ యూనియన్ నిర్వహించే సింక్రో-9 డెవలప్‌మెంట్ ట్రైనింగ్ క్యాంప్‌కు ఎంపికయ్యారు. ఈ నెల 19 నుంచి 25 వరకు థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగే శిక్షణా శిబిరంలో పాల్గొనేందుకు ఆమె ఇప్పటికే అక్కడికి చేరుకున్నారు. జాతీయ స్థాయిలో కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆమెను ఈ శిక్షణకు నామినేట్ చేసింది. ప్రపంచ స్థాయి కోచ్‌ల పర్యవేక్షణలో జరిగే ఈ క్యాంప్‌లో సింక్రొనైజ్డ్ స్కేటింగ్, అధునాతన సాంకేతిక నైపుణ్యాలు, ఫిట్‌నెస్, కొరియోగ్రఫీ తదితర అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. చైత్ర దీపిక ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించి ప్రతిభ చాటుకున్నారు. ఆమె ఈ శిక్షణలోనూ రాణించి భవిష్యత్తులో ఒలింపిక్స్ సహా అంతర్జాతీయ పోటీల్లో దేశానికి మరిన్ని పతకాలు తీసుకురావాలని కుటుంబ సభ్యులు, కోచ్‌లు, క్రీడాభిమానులు ఆకాంక్షించారు.

# రూ.90 లక్షలతో వీరభద్ర నగర్ లో భారీ కల్వర్టు నిర్మాణం

**తీరనున్న ట్రాఫిక్ ఇబ్బందులు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ జూలై19:** గత రెండు దశాబ్దాలుగా నగరం జనాభా , వాహనాలు విస్తృతంగా పెరుగుతున్న క్రమంలో తూర్పు రైల్వే స్టేషన్ మార్గం కూడా ఒకటి. గతంలో ఈ మార్గంలో హుక్కంపేట ఆవ విస్తరించి గడ్డి పొలాలతో నామా మాత్రపు వాహన ప్రయాణాలు రాకపోకలు

జరిగేవి. కాలక్రమేణ పశ్చిమ రైల్వే స్టేషన్ రోడ్డు ఆక్రమణలతో , వాహనాల రద్దీతో విపరీతమైన ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. దాంతో మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్, పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్య పరిష్కారానికి తూర్పు వైపు రైల్వే స్టేషన్ రోడ్డుని అభివృద్ధి చేయాలని, 100 అడుగుల రోడ్డుగా విస్తరించాలని ప్రతిపాదించారు. గత పదేళ్లు గా ఈ ప్రాంతంలో భారీ అపార్ట్మెంట్లు, వాంబే గృహాలు, వాణిజ్య,విద్యా సంస్థలు పెరిగాయి. సమీపంలోని జాతీయ రహదారి ,ఆర్టీసీ కాంప్లెక్స్ కూడా ఉండడం వల్ల ఈ రోడ్డు విపరీతమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. తూర్పు రైల్వే స్టేషన్ రోడ్ ను 100 అడుగుల రోడ్డుగా విస్తరించడానికి మార్కింగ్ చేపట్టారు. ఈ మార్గంలో వీరభద్ర నగర్ పాత కబేలా వద్ద ఉన్న సింగిల్ కలవర్టు శిధిలావస్థకు చేరింది. రోడ్డు విస్తరణలో భాగంగా ఈ కల్వర్ట్ ను రూ 90 లక్షల తో విస్తరించడానికి అధికారులు పనులు పట్టారు. 100 అడుగుల వెడల్పుతో కల్వర్ట్ పనులు జరుగు తున్నాయని, మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్ కార్పొరేషన్ నోటిఫైడ్ కాంట్రాక్టర్ తమ్మయ్య నాయుడుకి పనులు అప్పగించామని కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

ప్రస్తుతం బేస్మెంట్ పూర్తయిందని త్వరలో స్లాబ్ నిర్మాణం చేపడతామని, మరో నెల రోజుల్లో వినియోగంలోకి తీసుకొస్తామని అధికారులు తెలిపారు. గోదావరి వీరభద్ర నగర్లో రోడ్డుకు ఇరువైపులా రైల్వే స్టేషన్ వరకు కూడా విస్తరణ విస్తరణ పనులకు మార్కింగ్ చేపట్టాలని విస్తరణ పనులు చేపడతామని అధికారులు పేర్కొన్నారు. పుష్కరాలు నాటికి రోడ్డు డివైడర్లు , సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. పశ్చిమ రైల్వే స్టేషన్ కు, రోడ్డుకు ప్రత్యామ్నాయంగా తూర్పు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు కూడా జరుగుతున్నాయి. తూర్పు రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ పూర్తి వినియోగంలోకి వస్తే ట్రాఫిక్ సమస్య తీరుతుందని ప్రజలు, అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


## 39 డివిజన్ లో డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీకారం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూలై 19:**దాదాపు రెండు దశాబ్దాలుగా స్థానిక డీవిజన్ ప్రజలను వేధిస్తున్న సమస్యల కు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక 39వ డివిజన్ లింగంపేట రెండో వీధిలో రూ.13.50 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 39వ డివిజన్లో ఇప్పటికే రూ.2.60 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేశామని, మరో రూ.52 లక్షల విలువైన పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. లింగంపేటలోని దేవాలయం వద్ద కల్వర్టు, రోడ్డు ఎత్తు పెంపు పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. డివిజన్ ఇన్‌చార్జి ప్రదీప్ ప్రతిపాదించిన మరో మూడు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని రూ.1.80 కోట్ల అభివృద్ధి పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించాయని వెల్లడించారు. 39వ డివిజన్ను నగరానికి ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుందని, ప్రజల సహకారంతో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రత్యేక లోక్ అదాలత్ లో 1,881 చెక్ బౌన్స్ కేసులు పరిష్కారం

* ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎల్.వెంకటేశ్వర రావు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూలై 19:**జిల్లాలోని వివిధ న్యాయస్థానాల పరిధిలో అపరిష్కృతంగా ఉన్న నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్--1881 (ఎన్.ఐ. యాక్ట్) కు సంబంధించిన కేసుల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా 26 ప్రత్యేక లోక్ అదాలత్ బెంచ్‌లను ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) ఛైర్మన్ ఎల్. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో భాగంగా 9వ అదనపు జిల్లా జడ్జి జి. షణ్ముఖరావు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం జిల్లా కోర్టులు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల పరిధిలోని ఎన్.ఐ. యాక్ట్ కేసులను పరిశీలించి పరిష్కరించారు. రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.వి. నాగ రంజీత్ కుమార్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), మెజిస్ట్రేట్ కోర్టుల పరిధిలోని ఎన్.ఐ. యాక్ట్ కేసులను పరిశీలించి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎల్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మిగిలిన 24 ప్రత్యేక లోక్ అదాలత్ బెంచ్‌లలో కూడా ఆయా కోర్టుల పరిధిలోని నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ చెక్ బౌన్స్ కేసులను పరిశీలించి పరిష్కరించినట్లు తెలిపారు. ప్రత్యేక లోక్ అదాలత్‌లో చెక్ బౌన్స్ కేసులతో పాటు ఎన్.ఐ. యాక్ట్ పరిధిలోని 1,881 కేసులను ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో రాజీమార్గంలో పరిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనం ఆదా కావడంతో పాటు, ఇరుపక్షాల మధ్య సఖ్యత నెలకొని పరస్పర అంగీకారంతో వివాదాలకు ముగింపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## మలకపల్లిలో రైతులకు పంటల ఉత్పత్తులపై అవగాహనా సదస్సు





**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 19:**మండలంలోని మలకపల్లి గ్రామంలో శనివారం విలువ ఆధారిత ఉత్పత్తులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పంట అనంతరం నిరుపయోగంగా పడి ఉండే అరటి పీచు పదార్థాన్ని ఉపయోగించుకుని ఫైబర్ ఇండస్ట్రీలో ఉపయోగించుకుంటే రైతులకు అధిక ఆదాయం వస్తుందని, దీనికి ఉద్యాన శాఖ 35 శాతం రాయితీని అందజేస్తున్నారని చెప్పడం జరిగింది. ఇలా పొలంలో నిరుపయోగంగా పడి ఉండడం వల్ల దానిలో అనవసరపు బ్యాక్టీరియా చేరి తదుపరి పంటకు నష్టం వాటిల్లుతుందని డిహెచ్ఓ ఎన్.మల్లికార్జునరావు వివరించడం జరిగింది. పిడిఏపిఎంఐపి అడపా దుర్గేష్ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ లో బనానా ఫైబర్ ఇండస్ట్రీలో 35 శాతం వరకు రాయితీ ఉందని, 90 శాతం వరకు బ్యాంకు లోన్ సదుపాయం కూడా ఉందని, దీనిని రైతులు విరివిగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఇలా ఇండస్ట్రీలు రావడం వల్ల కొంత వరకు ఉపాధి కలిగించవచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఉద్యాన శాఖ అధికారి పి.లావణ్య మాట్లాడుతూ ప్రస్తుత ఉద్యాన శాఖలో అమలవుతున్న పథకాలను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర.డి.ఏ పిడి నగేష్, కలెక్టరేట్ నుండి దీరజ్, ముంబై నుండి ఇన్వెస్టర్ నికిలేష్, మలకపల్లి సొసైటీ చైర్మన్ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ సర్పంచ్ మద్దిపాటి ప్రకాశరావు, మేకల శ్రీనివాసరావు, మద్దిపాటి రామారావు, మద్దూకూరి శ్రీనివాసరావు, ముళ్ళపూడి కాశీ విశ్వనాథం, హార్టికల్చర్ అసిస్టెంట్ వై.విద్యా సాగర్, అగ్రికల్చర్ సిబ్బంది మోహన్, ఆషిఫా, రూప లావణ్య, అధిక సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగింది.

## ఎస్.సి.,ఎస్.టి.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాం : ఎమ్మెల్యే బొలిశెట్టి






**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జులై 19:** కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎస్సీ,ఎస్టీ,బీసీ, బడుగు బలహీన వర్గాల విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో, సమగ్రమైన కార్యాచరణ చేపట్టామని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళాశాల బాలుర వసతి గృహంలో విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు తదితర వస్తువులతో కూడిన కిట్లను ఆదివారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి అరుణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన వస్తువుల పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు.

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం వసతి గృహలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ తదితరాలను నిర్వీర్యం చేసి, ఎస్సీలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా డోలాఆంజనేయస్వామి బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన టవల్స్, రెండు నైట్‌డ్రెస్‌లు, బెడ్‌షీట్, ట్రంక్ బాక్స్ తదితర సామగ్రిని అందిస్తున్నారని అన్నారు. విద్యార్థులు తమ సొంత ఇంట్లో తల్లిదండ్రుల వద్ద ఉన్నప్పటి కంటే మెరుగైన రీతిలో వసతిగృహాలు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందిస్తున్నామని అన్నారు.


ఈ సౌకర్యాలను చూసి మరికొందరు విద్యార్థులు ప్రభుత్వ హాస్టళ్లలో చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. విద్యే శాశ్వత సంపద అనే విషయాన్ని గ్రహించి,విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకుఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల గురించి, తల్లిదండ్రులకు, ప్రజలకు తెలియజేసి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి శాకంబరి అలంకరణ







* శ్రీ ముత్యాలమ్మ సేవలో ఎమ్మెల్యే బొలిశెట్టి
* అమ్మవారి శాకంబరి అలంకరణ ఉత్సవంలో ప్రత్యేక పూజలు
* ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే

**తాడేపల్లిగూడెం,పెన్ పవర్. జూలై 19:** స్థానిక ముత్యాలంబాపురంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ వారి ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా శాకంబరీ అలంకరణ ఉత్సవం ఆదివారం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాష్ట్ర ప్రజలు, స్థానిక ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ముత్యాలమ్మ వారి కృపతో మళ్లీ కరోనా వంటి విపత్తులు రాకూడదని ఆకాంక్షించారు. వర్షాలు కురవాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని వరుణ యాగం నిర్వహించాలని సూచించారు.

భవిష్యత్తులో కరువు పరిస్థితులు రాకుండా అమ్మవారి కటాక్షం ఉండాలని ప్రార్థించారు.

ఆలయ నిర్మాణానికి ఇంకా రూ.10 లక్షల నిధులు అవసరమని ధర్మకర్తలు తెలియజేయటంతో తన వంతుగా రూ.1 లక్ష విరాళం అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ నిర్వహణ అధికారి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బ్యాంకుల జాతీయీకరణ ఘనంగా 57వ వార్షికోత్సవం.






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జులై 19.**బ్యాంకుల జాతీయీకరణ 57వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, తాడేపల్లిగూడెం పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణ నందు బ్యాంకు ఉద్యోగుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా టీవీ సూర్యనారాయణ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సంఘం కార్మికులకు ఉద్యోగులకు కార్మిక సంఘాలకు, దేశ ప్రజలకు , బ్యాంకింగ్ రంగ ఉద్యోగులకు 57వ వార్షికోత్సవశుభాకాంక్షలు తెలియ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

బ్యాంకింగ్ కొద్దిమంది ప్రత్యేక వర్గాలకే కాకుండా దేశ ప్రజలందరికీ సేవ చేయాలనే లక్ష్యంతో నిరంతరం పోరాడిన అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘము యొక్క పాత్రను, బ్యాంకు ఉద్యోగులు, ఇతర కార్మిక సంఘాలు మరియు ప్రజా ఉద్యమాల త్యాగాలను గుర్తు చేశారు.

1969లో బ్యాంకుల జాతీయీకరణకు ముందు, బ్యాంకింగ్ సేవలు ప్రధానంగా పట్టణ ప్రాంతాలకే పరిమితమై, పెద్ద పరిశ్రమలు మరియు సంపన్న వ్యాపార వర్గాల అవసరాలకే ఎక్కువగా సేవలందించేవి. రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, గ్రామీణ కుటుంబాలు వంటి కోట్లాది మంది ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండేవి కాదు. 1969 జూలై 19న 14 ప్రధాన వాణిజ్య బ్యాంకులను జాతీయం చేయడం జరిగింది. అంతకు ముందు బ్యాంకులో ప్రైవేట్ రంగంలో పెద్ద పరిశ్రమలు మరియు సంపన్న వ్యాపార వర్గాల అవసరాలకే ఎక్కువగా సేవలందించేవి. రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, గ్రామీణ కుటుంబాలు వంటి కోట్లాది మంది ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండేవి కాదు. 1969 జూలై 19న 14 ప్రధాన వాణిజ్య బ్యాంకులను జాతీయీకరించడం భారత చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఆ నిర్ణయం బ్యాంకింగ్‌ను దేశ ఆర్థిక అభివృద్ధికి మరియు సామాజిక న్యాయానికి పునాదిగా మార్చింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలిచాయి. ప్రభుత్వరంగ బ్యాంకులు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలకు బ్యాంకింగ్ సేవలను విస్తరించడం, వ్యవసాయానికి రుణాలు అందించడం, సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేయడం, ఆర్థిక సమగ్రత ను పెంపొందించడం, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలను సాధికారత కల్పించడం, విద్యా మరియు గృహ రుణాలు అందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి అనేక రంగాల్లో ప్రజాసేవ చేశాయి. ప్రజల పొదుపులను సమీకరించి, ఉత్పాదక రంగాలకు రుణాలు అందించడం ద్వారా ఉపాధి కల్పన మరియు దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి. జాతీయ సంక్షోభాల సమయంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల సేవలు మరింత స్పష్టంగా కనిపించాయి. ఆర్థిక మందగమనం, ప్రకృతి వైపరీత్యాలు, ప్రపంచ ఆర్థిక సంక్షోభం, కరోనా మహమ్మారి వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రజలకు నిరంతర బ్యాంకింగ్ సేవలను అందించాయి. అత్యవసర రుణాలను మంజూరు చేసి, ప్రభుత్వ ఉపశమన చర్యలను సమర్థవంతంగా అమలు చేశాయి. లాభాల కంటే ప్రజాసేవకే ప్రాధాన్యం ఇవ్వడం ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రత్యేకత అని ఆయన మాట్లాడారు. జవహర్లాల్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జో నల్ సెక్రటరీ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల విలువలను కాపాడడంలో కార్మిక సంఘాల పాత్ర అమూల్యమైనది. అని ఐక్యత, వైపాక్షిక చర్చలు, ప్రజాస్వామ్య పోరాటాల ద్వారా ఉద్యోగుల హక్కులను కాపాడటమే కాకుండా, ప్రజా ప్రయోజనాలను కూడా రక్షించాయి అంటూ ప్రభుత్వ రంగ బ్యాంకులను బలహీనపరిచే విధానాలను నిరంతరం వ్యతిరేకించాలని పేర్కొన్నారు. పెరుగుతున్న ప్రైవేటీకరణ ప్రయత్నాలు వలన గ్రామీణ ప్రాంతాలు మరియు బలహీన వర్గాలకు బ్యాంకింగ్ సేవల ప్రాధాన్యత తగ్గిపోవడం, ప్రజా సంక్షేమం కంటే లాభాలకు ప్రాధాన్యం పెరగడం, ఆర్థిక అసమానతలు పెరగడం, ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడడం, ప్రభుత్వ రంగ బ్యాంకుల అభివృద్ధి పాత్ర బలహీనపడడం వంటివి ఆందోళనను కలిగిస్తున్నాయి అని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో, ప్రభుత్వ రంగ బ్యాంకులను మరింత బలోపేతం చేయడం, ఆధునీకరించడం, రక్షించడం పట్ల మన నిబద్ధతను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శిలా శ్రీనివాసరావు ప్రెసిడెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ యూనిట్ బి ఏడుకొండలు జాయింట్ సెక్రెటరీ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ బల్ల శ్రీనివాసరావు నాయకులు బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ లింగంపల్లి గాంధీ యూనియన్ బ్యాంక్ కిరణ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు యథావిధిగా పీజీఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్



**ప్రజల నుంచి అర్జీల స్వీకరణ.. ఫీడ్‌బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్**


**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ జూలై 19** : ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో భాగంగా సోమవారం (జూలై 20) యథావిధిగా పీజీఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. రంపచోడవరంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజల నుంచి పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌కు సంబంధించిన అర్జీలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను జిల్లా పీజీఆర్ఎస్ కేంద్రంలో నేరుగా సమర్పించవచ్చని, అలాగే 1100 టోల్‌ఫ్రీ నంబర్, మీకోసం వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించేందుకు పీజీఆర్ఎస్ పౌరుల అభిప్రాయ సేకరణకు క్యూఆర్ కోడ్ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా, మండల స్థాయి పీజీఆర్ఎస్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను సేవలు పొందిన అనంతరం పౌరులు తమ మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేసి తమ అభిప్రాయాలను నమోదు చేయాలని కలెక్టర్ కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**200 మందికి వైద్య సేవలు.. రోగులకు అన్నదానం**







**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ జూలై 19** : రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల, రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం సిరిగిందలపాడు గ్రామంలో ఆదివారం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ తెలిపారు.వైద్యులు శ్రీనివాస్ రాయుడు, దాసరి ఉమామహేష్, పావని ప్రియ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించారు. శిబిరంలో 64 మందికి రక్త పరీక్షలు, 15 మందికి థైరాయిడ్ పరీక్షలు, 8 మందికి ఎక్స్‌రేలు, 6 మందికి ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. అలాగే 17 మందికి ఫిజియోథెరపీ సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు.వైద్య శిబిరానికి హాజరైన రోగులు, వారి సహాయకులకు రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రామకృష్ణ మిషన్ సిబ్బంది, వైద్య సేవల సమన్వయకర్త కానుమోను శ్రీనివాస్, వాలంటీర్లు గిరిరాజ్ కృష్ణ, బొగ్గుల కాటం రెడ్డి, దాసరి పెద్ద అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ మహాగర్జనకు ఏజెన్సీ గిరిజన సంఘం మద్దతు

**వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు**

**గంగవరం, పెన్ పవర్, జూలై 19**: 1/70 చట్టం రద్దు కోసం జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా రంపచోడవరంలో సోమవారం (జూలై 20) నిర్వహించనున్న ఆదివాసీ మహాగర్జనకు ఏజెన్సీ గిరిజన సంఘం మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ప్రజలు, విద్యార్థులు, యువకులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. 1/70 రెగ్యులేషన్ చట్టాన్ని రద్దు చేసేందుకు సుప్రీంకోర్టు వేదికగా కుట్రలు జరుగుతున్నాయని ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు, కొండమొదలు సర్పంచ్ వేట్ల విజయ ఆరోపించారు. ఆదివాసీల భూమి హక్కులను కాపాడుకునేందుకు మరోసారి ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఆదివాసీల ఉపాధి హక్కుకు సంబంధించిన జీవో నంబర్ 3ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టం రద్దు ప్రయత్నాలకు వ్యతిరేకంగా, జీవో నంబర్ 3 పునరుద్ధరణ కోసం ఆదివాసీ ప్రజా సంఘాలు చేపడుతున్న ఆందోళనకు తమ సంఘం పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు వంజం జోగారావు, వేట్ల సత్యనారాయణ, జిల్లా సహాయకార్యదర్శి తాటి బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల విద్యా సంస్థల విద్యార్థులకు 'షైనింగ్ స్టార్స్' అవార్డులు







**చాగల్లు, పెన్ పవర్, జులై 19:** చాగల్లు మండల పరిధిలోని కాపవరంలో ఉన్న తిరుమల విద్యా సంస్థల విద్యార్థులు 2025-26 పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. 600 మార్కులకు బి.పూర్ణిత కీర్తి 596 మార్కులు, యు.పుష్ప రాజి శ్రీ షర్మిల 595 మార్కులు, వరదిప్మా జె.ఎల్.ప్రమోద 593 మార్కులు, చల్లాబత్తుల ప్రియ వైష్ణవి 592 మార్కులు, పెట్టా దుర్గ వెంకట సురేంద్ర 591 మార్కులు, బొరగం మోహిత్ కుమార్ 575 మార్కులు సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచారు. ఈ ఉత్తమ మార్కులతో విజయం సాధించిన విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'షైనింగ్ స్టార్స్' అవార్డ్స్ కు ఎంపికయ్యారు. మొత్తం ఆరుగురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో వీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలీసు కుటుంబాల పిల్లల ప్రతిభకు ప్రోత్సాహం





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూలై 19:** తూర్పు గోదావరి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిశోర్ మార్గదర్శకత్వంలో పోలీసు కుటుంబాల చిన్నారుల కోసం 40 రోజుల పాటు నిర్వహించిన వేసవి క్రీడా శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరం లో చిన్నారులకు వివిధ క్రీడల్లో శిక్షణ అందించడంతో పాటు, వారి ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు, పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. పోలీసు కుటుంబాలకు చెందిన 10వ తరగతి, ఇంటర్మీడి యట్, ఐ ఐ టి జీ, పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహిస్తూ మొత్తం రూ.5,52,000 - నగదు ప్రోత్సాహకాలు ప్రశంసా పత్రాలు అందజేసారు. పోలీసు కుటుంబాల పిల్లల ఆరోగ్యం, విద్య, క్రీడా ప్రతిభ భవిష్యత్తుకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీకి పోలీసు సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారుల కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పాటిల్ దేవరాజ్ మనీష్, డీఎస్పీలు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి ప్రమాద బాధిత కుటుంబాలకు రూ.25 వేల తక్షణ సాయం

- వర్షాకాలంలో గోదావరిలో చేపల వేటకు వెళ్లొద్దు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ దినేష్ కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ జూలై 19 :** గోదావరి నదిలో ఇటీవల జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఐదుగురు గిరిజనుల కుటుంబాలకు జిల్లా యంత్రాంగం తరపున తక్షణ సహాయంగా ఒక్కో కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందాల్సిన పూర్తి పరిహారంతో పాటు ఇతర సంక్షేమ ప్రయోజనాలను కూడా అత్యవసరంగా అందించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.వర్షాకాలంలో గోదావరి నదిలో నీటిమట్టం, ప్రవాహం అనూహ్యంగా పెరిగే అవకాశం ఉన్నందున గిరిజనులు, మత్స్యకారులు, నదిపై ఆధారపడి జీవించే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. వాతావరణ శాఖ, రెవెన్యూ, పోలీసు శాఖలు జారీ చేసే హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని, ప్రవాహం ఉధృతంగా ఉన్న సమయంలో చేపల వేటకు లేదా ఇతర అవసరాల కోసం నదిలోకి వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.గోదావరి పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు ప్రమాదకర పరిస్థితులను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక రెవెన్యూ, పోలీసు లేదా విపత్తు నిర్వహణ అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. ప్రజల సహకారంతోనే ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

## నాన్-ట్రైబల్స్‌కు డి-పట్టాలు ఇవ్వడం దుర్మార్గం



**గంగవరం, పెన్ పవర్ జూలై 19 :** ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా నాన్-ట్రైబల్స్‌కు డి-పట్టాలు జారీ చేయడం దుర్మార్గమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆరోపించారు. గంగవరం మండలం చిన్న ఏటిపల్లి గ్రామంలో ఆదివాసుల సమస్యలను ఆదివారం ఆయన అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన ఆదివాసులకు ప్రత్యామ్నాయ నివాస స్థలాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఆదివాసులపై దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, నాన్-ట్రైబల్స్‌కు జారీ చేసిన అక్రమ డి-పట్టాలను రద్దు చేయాలని కోరారు. అక్రమ పట్టాల వ్యవహారంలో సంబంధం ఉన్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం త్వరలో బాధితులతో కలిసి కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామని కుంజా శ్రీను హెచ్చరించారు.

## అమ్మవారికి ఆషాడ మాసం సారె



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జూలై 19;** గట్టు మహాలక్ష్మి తల్లి అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా గ్రామస్తులు సారే సమర్పించారు. ఆదివారం పి రాజవరం గ్రామంలో వేంచేసి ఉన్న అమ్మవారికి సారే సమర్పించడం జరిగింది. అమ్మవారికి 11 రకాల పిండి వంటలు చేయించి మేళతాళాలతో గ్రామస్తులతో ఊరేగింపుగా వెళ్లి సమర్పించారు. గ్రామ కమిటీ సభ్యులు జాస్తి సత్యనారాయణ ,గంజి సూర్యనారాయణ రెడ్డి, ఆచంట లక్ష్మీపతి ,కుసం సత్యనారాయణ రెడ్డి, కోసం రాజ్యలక్ష్మి ,కుసం కనకదుర్గ, బోధ రాధ, కొడవటి రాణి, బూరుగుపల్లి రాణి, గ్రామస్తులు, ప్రజలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్‌పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా ప్రజల స్పందన తెలియజేయాలి

కలెక్టర్ హరేందిర ప్రసాద్

**కాకినాడ, పెన్ పవర్ జూలై 19:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) సేవలపై ప్రజలు క్యూ.ఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ పిలుపునిచ్చారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,పి.జి.ఆర్.ఎస్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, జవాబు దారీతనంతో నిర్వహించడంతో పాటు పౌరుల సంతృప్తిని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ఇందులో భాగంగా జిల్లా,మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలను సందర్శించే ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు క్యూ.ఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా,మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాల్లో క్యూ.ఆర్ కోడ్‌ను స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రదేశాల్లో పెద్ద పరిమాణంలో ముద్రించి ప్రదర్శించాలని సూచించారు.పి.జి.ఆర్.ఎస్ సేవలు పొందిన వెంటనే ప్రజలు తమ మొబైల్ ఫోన్‌తో క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సేవలపై తమ అభిప్రాయాన్ని నమోదు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. అలాగే నోటీసు బోర్డులు, హెల్ప్‌డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్ల వద్ద కూడా క్యూ.ఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు.క్యూ.ఆర్ కోడ్ ద్వారా అందిన స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్‌కు చేరుతుందని పేర్కొన్నారు. అలాగే అర్జీల స్థితిగతులను తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, మండల కార్యాలయాల్లో నిర్వహించే పి.జి.ఆర్.ఎస్‌లో ప్రజలు తమ అర్జీలు సమర్పించి, అనంతరం క్యూ.ఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేసి సేవల మెరుగుదలకు సహకరించాలని కలెక్టర్ హరేందిర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

https://pgrs.ap.gov.in/Home/QRGrievanceFeedback
https://qrfy.io/r/tiPojqPsFB

ప్రజా సమస్యల పరిష్కార వేదిక(PGRS)-మీకోసం

PGRS FEEDBACK

పైన తెలిపిన క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకొని మీరు పెట్టుకున్న అర్జీ నెంబర్ కి ఫీడ్ బ్యాక్ ఇవ్వగలరు తర్వాత సంబంధిత అధికారి వారు మిమ్మల్ని సంప్రదిస్తారు

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలి





విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కాకినాడ, పెన్ పవర్ జూలై 19:** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ సూచించారు. విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు.ఆదివారం కాకినాడ నగరంలోని జగన్నాథపురంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు నిత్యావసర సామగ్రిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్, కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తోందన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదివి జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 పోస్ట్ మెట్రిక్, 21 ప్రీ మెట్రిక్ వసతిగృహాల్లోని మొత్తం 2,800 మంది విద్యార్థులకు ఇదే రోజు నిత్యావసర సామగ్రి పంపిణీ చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.అలాగే జిల్లాలోని అన్ని వసతిగృహాల్లో సీఎస్ఆర్ నిధులతో పరుపులు, ఆర్ఓ వాటర్ ప్లాంట్లు, ఇన్వర్టర్లు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్ల ఏర్పాటు కోసం కృషి చేసిన మాజీ జిల్లా కలెక్టర్ సగిలి షణ్‌మోహన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు కోల్గేట్ టూత్‌పేస్టులు, బ్రష్‌లు, దువ్వెనలను ఉచితంగా అందించిన శ్రీ విద్యాలయ ఫ్రీ ఎడ్యుకేషన్ ఫర్ గర్ల్స్, కాకినాడ సంస్థకు జిల్లా యంత్రాంగం ధన్యవాదాలు తెలిపింది.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణి, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు వై.వాణి, పి. శేషుకుమార్, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా వారాహీ అమ్మవారికి పూజలు



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 19:** మాచవరం గ్రామంలో శివాలయం ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ వారాహి దేవి అమ్మవారికి ఆషాడ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా అయిదవరోజు అమ్మవారి ని ప్రత్యేక అలంకరణ లో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.
ఆలయ అర్చకులు మాచరి సూర్యనారాయణ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు జోగి కృష్ణ చైతన్య, గుత్తుల సురేష్, కొమ్ముల బాబీ, వాకపల్లి బాబీ, మణికంఠ భక్తలకు అన్ని ఏర్పాట్లు చేసారు. అమ్మవారి ని దర్శించుకున్నవారిలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, దొమ్మేటి సత్యమోహన్, కామిశెట్టి సాయిబాబు, వాకపల్లి ఆనంద బాబు, మైపాల నానాజీ మట్టపర్తి హరి తదితరులు పాల్గున్నారు

## ముద్రగడ సమాధి వద్ద అశ్రునయనాలతో దళిత సోదరులు, అక్కచెల్లెమ్మల ప్రత్యేక ప్రార్థనలు.. -ముద్రగడ కుటుంబానికి పరామర్శించి ఓదార్పు ఇచ్చిన పలువురు క్రైస్తవ సంఘస్తులు.





**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 19**:పేదల పెన్నిధి, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మరణం కిర్లంపూడిలోని ప్రతి ఇంటా తీరని శోకాన్ని నింపింది. ఆదివారం కిర్లంపూడి, ఆర్ సి ఎం చర్చి సంఘస్తులు, సెయింట్ పాల్ లూథరన్ చర్చి సంఘస్తులు, ఇమ్మానియేల్ ప్రార్థన మందిరం సంఘస్తులు చిల్లంగి ప్రార్థనా మందిరం సంఘస్తులు, దళిత సోదరులు, అక్కచెల్లెమ్మలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వర్గీయ మాజీ ముద్రగడ సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అశ్రునయనాలతో నివాళు లర్పించారు.అనంతరం ముద్రగడ కుమారులు ముద్రగడ బాలు,ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ముద్రగడ గిరిబాబు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ కష్టసుఖాల్లో తోడు నిలిచిన ఒక గొప్ప నాయకుడిని, పెద్ద దిక్కును కోల్పోయామంటూ అక్కచెల్లెమ్మలు ఈ సందర్భంగా కన్నీటి పర్యంతమయ్యారు. తమ గుండెల్లో ముద్రగడ ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం తపించిన ముద్రగడ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు పూర్తి ధైర్యాన్ని ఇవ్వాలని వారు కోరుకున్నారు.

## ముద్రగడ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ వంకా రవీంద్ర.





**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై, 19:**రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన మహానేత ముద్రగడ పద్మనాభం మృతి తీరని లోటు అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ వంకా రవీంద్ర అన్నారు.కిర్లంపూడిలో దివంగత నేత ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ వంకా రవీంద్ర, కాపు జేఏసీ నాయకులు ఆకుల రామకృష్ణ,తోట రాజీవ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ముద్రగడ కుమారులు ముద్రగడ బాలు, ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబులను పరామర్శించి తమ తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.ఎమ్మెల్సీ వంకా రవీంద్ర, కాపు జేఏసీ నేత ఆకుల రామకృష్ణ, మాట్లాడుతూ రాజకీయాల్లో ముక్కుసూటిగా మాట్లాడి పదవులు శాశ్వతం కాదని ప్రజలకు సేవలందించడమే లక్ష్యమని పనిచేసిన నాయకుడు ముద్రగడ పద్మనాభం అని వారి మృతి తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు.

## వ్యవస్థాపకుల ఆశయాలకు అనుగుణంగానే ఐడియల్ కళాశాల ప్రస్థానం

పదవీ విరమణ సిబ్బంది ఆత్మీయ సమ్మేళనం ఘనంగా





**కాకినాడ, పెన్ పవర్,జూలై 19**: 1970లో ఉన్నత ఆశయాలు, సమాజానికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో స్థాపించిన ఐడియల్ కళాశాల, వ్యవస్థాపకుల ఆశయాలకు అనుగుణంగానే విద్యాసేవలను కొనసాగిస్తోందని కళాశాల పరిపాలనాధికారి జీవీకే వర్మ తెలిపారు.ఆదివారం కాకినాడ--సామర్లకోట రోడ్డులోని ఐడియల్ కళాశాల ప్రాంగణంలో ఇప్పటివరకు పదవీ విరమణ చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి 70 నుంచి 85 సంవత్సరాల వయస్సు గల పలువురు పదవీ విరమణ చేసిన సిబ్బంది హాజరై కళాశాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కలిసి పనిచేసిన రోజులను నెమరువేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.తాము రూ.300 వేతనంతో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, ప్రస్తుతం సుమారు రూ.లక్ష వరకు పెన్షన్ పొందుతున్నామని, ఇందుకు ఐడియల్ కళాశాల తమ జీవితాలకు బలమైన పునాది వేసిందని పేర్కొంటూ కళాశాల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ విశేషాలు, ఉద్యోగ అనుభవాలను పరస్పరం పంచుకుంటూ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా జీవీకే వర్మ మాట్లాడుతూ, పీవీఎన్ రాజు, ఎన్ఎస్ఆర్ శాస్త్రి, పి. చిరంజీవిని కుమారిలు సమాజ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఐడియల్ కళాశాలను స్థాపించారని తెలిపారు. జూనియర్ కళాశాలగా ప్రారంభమైన ఈ విద్యాసంస్థ అనంతరం డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ తదితర కోర్సులతో విస్తరించి వేలాది మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చిందన్నారు. ప్రస్తుతం ఐడియల్ విద్యాసంస్థల్లో సుమారు 4,500 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. త్వరలో మరో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం పదవీ విరమణ చేసిన సీనియర్ ఉద్యోగి ఎన్‌బీవీ సుబ్బరాజును జీవీకే వర్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పదవీ విరమణ చేసిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సైనింగ్ స్టార్ గా ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపిక.




**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 19:** మండల కేంద్రమైన ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నుండి ప్రత్తిపాడు మండలానికి సైనింగ్ స్టార్ గా మైనపాటి నీరజ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ జాన్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.ఈనెల 20 వ తేదీన సోమవారం కాకినాడలో రాష్ట్ర మంత్రి జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రంతోపాటు 20వేల రూపాయలు నగదు ఇవ్వబోతున్నారన్నారు. దీనికి కారణమైన ప్రత్తిపాడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానన్నారు

## అన్నవరంలో కన్నులపండువగా శ్రీ సత్యదేవుని రథ సేవ







**అన్నవరం (పెన్ పవర్), జూలై 19** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం రత్నగిరిపై వెలసిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో 'శ్రీ సత్యదేవుని రథ సేవ' ఆదివారం అత్యంత వైభవంగా, కన్నులపండువగా నిర్వహించారు.

ఈ విశేష వేడుకలో భాగంగా ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకాల సుగంధభరితమైన దివ్య పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా సిద్ధం చేసిన రథ వాహనంపై ఆశీనులను చేశారు. వేద పండితుల ఘనమైన మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల శబ్ద తరంగాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ రథాన్ని ఆలయ ప్రాంగణం చుట్టూ అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణ చేయించారు. రథ సేవను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో దేవస్థానం ఉన్నతాధికారులు, పాలకమండలి సభ్యులు, సూపర్ డెంట్ .భాస్కర్ రావు దేవస్థానం సిబ్బంది, ఆలయ ప్రధాన అర్చకులు, వ్రత పురోహితులు, స్థానిక గ్రామస్థులు మరియు దేశం నలుమూలల నుండి వచ్చిన భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు

## అన్నవరం ప్రసాదం విభాగం సిబ్బందితో ఈఓ సమీక్షా సమావేశం





**అన్నవరం: పెన్ పవర్ (జూలై 19)**శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణ (ఈఓ) సూర్యచక్రధరరావు ఈరోజు దేవస్థాన ప్రసాదం విభాగం (భూతాది) సిబ్బందితో తన కార్యాలయంలో ఒక ముఖ్య సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో ప్రసాదం విభాగం పనుల తీరును ఆయన కూలంకషంగా పరిశీలించారు. భక్తులకు అందే స్వామివారి ప్రసాదం విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా, పనులన్నీ సజావుగా సాగేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

ముఖ్యంగా ప్రసాదం ప్యాకింగ్ చేసే ఉద్యోగులు, ప్యాక్ చేసిన ప్రసాదాన్ని కౌంటర్లకు చేరవేసే సిబ్బందితో ఈఓ మాట్లాడి, పంపిణీ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ప్రసాదం తయారీ నుంచి భక్తులకు అందే వరకు ప్రతి దశలోనూ నాణ్యత, పరిశుభ్రత పాటించాలని స్పష్టం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కౌంటర్లలో ప్రసాదం నిరంతరం అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు

## జూలై 20న జిల్లాలో యథావిధిగా పీజీఆర్ఎస్

- **రెవెన్యూ క్లినిక్ నిర్వహణ**
- **కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

**కాకినాడ, పెన్ పవర్,జూలై 19:** ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), భూ సంబంధిత ఫిర్యాదుల పరిష్కార వేదిక (రెవెన్యూ క్లినిక్) కార్యక్రమాలు జూలై 20, సోమవారం జిల్లావ్యాప్తంగా యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో రెవెన్యూ అంశాలకు సంబంధించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో నిర్వహిస్తామని చెప్పారు. అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.ఇప్పటికే సమర్పించిన అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోయినా లేదా వాటి స్థితిగతులు తెలుసుకోవాలన్నా 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. అలాగే ప్రజలు తమ ఫిర్యాదులను 'మీ కోసమ్' పోర్టల్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు.జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిల్లో కూడా పీజీఆర్ఎస్ అర్జీల స్వీకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమకు సమీపంలోని డివిజన్, మండల లేదా మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ఫిర్యాదులు సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి నిత్య అన్నదానానికి భక్తులు విరాళం





**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 19:**ఏడు వారాల వెంకటేశ్వర స్వామివారి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. భక్తులు ఏడువారాల వెంకన్న నోము అనంతరం అష్టోత్తర, కళ్యాణం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరిస్తున్నారు.ఆలయ సన్నిధిలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. హుకుంపేటకు చెందిన వల్లేపల్లి వీర వెంకట సత్యసాయిరామకృష్ణ, వెంకట పద్మావతి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి నిత్య అన్నదాన పథకానికి రూ.51,002 విరాళంగా సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో దంపతులను ఆశీర్వదించగా, ఆలయ సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

## డొక్కా సీతమ్మ మెమోరియల్ అవార్డు అందుకున్న డాక్టర్ మోహిత్--సీత దంపతులు



**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 19**:కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలికి చెందిన లండన్ ఫిజియోథెరపిస్టులు డాక్టర్ చింతా మోహిత్ నాగసత్యకృష్ణ, డాక్టర్ సాయి సీత దంపతులు ప్రతిష్ఠాత్మక డొక్కా సీతమ్మ మెమోరియల్ అవార్డును అందుకున్నారు.

రావులపాలెంలోని కాపు కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ నాలుగో వార్షికోత్సవ సభలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు.డాక్టర్ మోహిత్--సీత దంపతులు ప్రతి ఆదివారం పేదలు, వృద్ధులు, పక్షవాత బాధితులకు ఆధునిక ఉచిత ఫిజియోథెరపీ వైద్య సేవలు అందించడంతో పాటు, అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతిరోజూ నిరుపేదలకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అలాగే పేద, వలస కూలీల పిల్లలు, భిక్షాటన చేసే చిన్నారుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తూ మానవతా సేవలో ఆదర్శంగా నిలుస్తున్నందుకు ఈ అవార్డును ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, విక్టరీ గ్రూప్ అధినేత విక్టరీ వెంకట్ రెడ్డి, సంస్థ అధ్యక్షుడు వల్లే రాజేష్ తదితరులు పాల్గొని దంపతులను అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ మోహిత్, డాక్టర్ సాయి సీత మాట్లాడుతూ, తమకు లభించిన ఈ అవార్డు వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా సమాజ సేవ పట్ల మరింత బాధ్యతను పెంచే ప్రేరణ అని అన్నారు. భవిష్యత్తులో కూడా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు, అన్నదాన కార్యక్రమాలు, విద్యా సేవలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.

మానవసేవే మాధవసేవ అనే భావనతో నిరంతరం సేవలందిస్తున్న డాక్టర్ మోహిత్--సీత దంపతులకు లభించిన ఈ డొక్కా సీతమ్మ మెమోరియల్ అవార్డు వారి సేవా ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచింది.

## స్వర్గీయ మాజీ మంత్రి ముద్రగడ, వంగవీటి కాపు జాతి ఆణిముత్యాలు.



- **ఇద్దరు ప్రజా నాయకులు మన మధ్య లేకపోవడం దురదృష్టకరం.**
- **వంగవీటి మోహన్ రంగా కుమార్తె వంగవీటి ఆశాకిరణ్.**

**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 19:** స్వర్గీయ మాజీ మంత్రి కాపు ఉద్యమ నేత, ముద్రగడ పద్మనాభం, స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా కాపు జాతిలో పుట్టిన రెండు ఆణిముత్యాలని వారు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని వంగవీటి మోహన్ రంగా కుమార్తె, వంగవీటి ఆశాకిరణ్ అన్నారు. ఆదివారం కిర్లంపూడి ముద్రగడ నివాసంలో ముద్రగడ సతీమణి పద్మావతి,వారి కుమారులు ముద్రగడ వీర రాఘవరావు(బాలు) ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబులను పరామర్శించి తమ తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ముద్రగడ సమాధి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వంగవీటి ఆశాకిరణ్ మాట్లాడుతూ రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసిన నేత, మాజీ మంత్రి స్వర్గీయ ముద్రగడ పద్మనాభం ఆకస్మిక మరణం ఆశా కిరణ్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు వంగవీటి రంగా స్వర్గీయ ముద్రగడ పద్మనాభంలకు మంచి స్నేహ సంబంధం ఉండేదని తెలిపారు.



వీరిద్దరూ పేద ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేసారన్నారు.ఉత్తరకంచి పోరాటంలో ముద్రగడతో పాటు వంగవీటి రంగా పాల్గొన్నారన్నారు. వంగవీటి రంగా చేపట్టిన కాపునాడులో ముద్రగడ పద్మనాభం పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు.

ఈ ఇద్దరు ఆణిముత్యాలను పేద ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు

## ఐదు దశాబ్దాల రాజకీయ చరిత్రలో అవినీతి మచ్చలేని రాజకీయ నాయకుడు ముద్రగడ.





**-ఆయన మృతి వారి కుటుంబానికే కాకుండా, రాష్ట్ర ప్రజలకు తీరని లోటు.**

**-మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు**

**కిర్లంపూడి, పెన్ పవర్,జూలై,19:**ఐదు దశాబ్దాల రాజకీయ చరిత్రలో అవినీతి మచ్చలేని రాజకీయ నాయకుడు మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత, గొప్ప స్నేహశీలి ముద్రగడ పద్మనాభం అని అటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని మాజీ మంత్రి,తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కిర్లంపూడి ముద్రగడ నివాసానికి సతీ సమేతంగా చేరుకుని ఆయన చిత్రపటానికి పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముద్రగడ సతీమణి పద్మావతి,వారి కుమారులు ముద్రగడ వీర రాఘవరావు( బాలు) ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబులను పరామర్శించి తమ తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని,సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ ముద్రగడతో గత ఐదు దశాబ్దాలుగా అపారమైన స్నేహబంధం ఉందని, ముద్రగడ గొప్ప స్నేహశీలి కావడమే కాకుండా,మాటకు కట్టుబడే వ్యక్తి అని బాపిరాజు అన్నారు. ఎమ్మెల్యేగా,మంత్రిగా అనేక పదవులు చేపట్టి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజామన్నలు పొందడమే కాకుండా, అవినీతి మచ్చ లేని రాజకీయ నాయకుడిగా ముద్రగడ గుర్తింపు పొందారన్నారు.అటువంటి నాయకుడు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. విలువలతో కూడిన రాజకీయ నాయకుడు ముద్రగడ అని అందుకే సతీ సమేతంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్రప్రగాఢ సంతాపం తెలియజేయడమే కాకుండా, వారి కుటుంబానికి నేను ఉన్నంతవరకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని బాపిరాజు తెలియజేశారు.

## కాకినాడ జిల్లా ఇన్‌చార్జి డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా ఆర్. సురేష్ బాధ్యతలు



**కాకినాడ, పెన్ పవర్ జూలై 19**: తూర్పుగోదావరి జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ అధికారి (డీటీవో)గా విధులు నిర్వహిస్తున్న ఆర్. సురేష్‌ను కాకినాడ జిల్లా ఇన్‌చార్జి డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా నియమించారు.ఈ సందర్భంగా శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను ఆర్. సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖకు సంబంధించిన అంశాలపై స్వల్పంగా చర్చించినట్లు సమాచారం.కాకినాడ జిల్లా ఇన్‌చార్జి డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆర్. సురేష్‌కు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com